Regd. No. M. 1112

సంపుటం 49 సంచిక 272

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO



గురువారం 15-11-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు

100 కోట్ల ఖర్చుకు అదనపు పద్దులు; రక్షణకు 95 కోట్ల కేటాయింపు

సైనికబలాల విస్తరణ, సరఫరా కార్యక్రమాలకు ప్రత్యేకంగా 75 కోట్లు

లోక్‌సభలో మొరార్జీ ప్రతిపాదనలు: చైనా దురాక్రమణ నిరోధానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబరు 14:

లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రతిపాదించిన 100 కోట్ల 40 లక్షల సప్లిమెంటరీ పద్దులలోను 75 కోట్ల రూపాయలు చైనా దండయాత్రను ఎదుర్కొనడానికి కేటాయింపబడినాయి.

ఈ 100 కోట్ల 40 లక్షలలోను 80 కోట్ల 34 లక్షలు రివిన్యూ పద్దులు. 20 కోట్ల 6 లక్షలు పెట్టుబడి పద్దులు. పెట్టుబడి ఖర్చులలో అదనపు వ్యయం అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని సైన్యము, విమాన బలం కాలూకు పనుల నిమిత్తం అవుతున్నది.

ఇందు నిమిత్తం దాదాపు 20 కోట్లు ఖర్చు పెడతారు.

రివిన్యూపద్దులలో అదనపు మొత్తాలు చైనా దురాక్రమణను నిరోధించడానికి అవలంబించిన చర్యలకోసం కేటాయింపబడుతున్నాయి.

ఈ మొత్తం 75 కోట్లు.

ఇందునిమిత్తం తీసుకున్న చర్యలు ఇవి (1) సైన్యాన్ని విస్తరించడం (2) మంజూరు అయిన బలాన్ని అధికం చెయ్యడం (3) ప్రాంతీయ సైన్యం (4) సైన్యాన్ని, సరఫరాలను చేరవేయడం (5) రవాణాకు కిరాయి (6) అయుధాలు, సరఫరాలు సమకూర్చుకోవడం (7) ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు. రివిన్యూ పద్దులో మిగిలిన మొత్తం కేంద్ర ఎస్టేటులు, రాబడి పన్ను, తంతి తపాలా శాఖలలో ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచడంవల్ల పెరిగిన ఖర్చులను అట్టుకోడానికి వినియోగింపబడుతుంది. ఇందుకు 3 కోట్ల 90 లక్షల ఖర్చు అంచనా వేస్తున్నారు.

చిల్లర ఖర్చులక్రింద 1 కోటి 83 లక్షలు కేటాయించారు.

ఈ 100 కోట్ల 40 లక్షలలో మ 4 కోట్ల 8 లక్షలు అదనపు మంజూరీ [illegible] మిగిలిన 96 కోట్ల 32 లక్షల రూపాయలూ పద్దుల పుస్తకంలో ఇమిడి వుండి, [illegible] నుండి సంగ్రహిస్తారు.

ఒక కోటి

యు. పి. చక్కెర మిల్లులచే రక్షణ నిధికి విరాళం

లక్నో, నవంబరు 14: జాతీయ రక్షణ నిధికి కోటి రూపాయలు విరాళ మివ్వటానికి యు. పి. చక్కెర పరిశ్రమ నిర్ణయించింది.

అందులో రు 50 లక్షలు చెఱకు పుట్టత్తిదార్లు. వారి సమాఖ్యలు విరాళ మిస్తాయి. మిగతా రు 50 లక్షలను ఫ్యాక్టరీ కార్మికులు, యాజమాన్యవర్గం, సిబ్బంది. చెఱకు విభాగం, చెఱకు సమాఖ్యల [illegible] ఉద్యోగులు విరాళ మిస్తారు.

యుపాకి కాల్చడంలో ప్రజలకు శిక్షణ

పథకంగురించి ఆలోచన: దేశీయాంగమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13: తుపాకి కాల్చడంలో ప్రజలకు శిక్షణనిచ్చే జాతీయ పథకాన్ని రూపొందించేందుకు పోలీసు, హోంశాఖ, యన్. సి. సి; తిరిగి సంస్థల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చెయ్యాలని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు జాతీయ సైనిక్ సంఘ పాలకవర్గం సమావేశాన్ని కార్యక్రమతివహించి మాట్లాడుతూ సూచించారు. జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలకు తుపాకి కాల్పు శిక్షణ ఇవ్వడానికి ఈ సంస్థ ప్రాయోజకసంఘం చేసివున్న సూచనను ఈ సమావేశం ధృవపరచింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలోను కళాశాలలోను దృఢకాయులైన విద్యార్థులందరికీ యన్. సి. సి. సీనియర్ డివిజన్‌లో చేర్చవలెనని ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ యం. మండ్లోయి భోపాల్ రేడియోలో ప్రసంగిస్తూ చెప్పడంచారు. మిగతా విద్యార్థులను ఏ. సి. సి; జూనియర్ యన్. సి. సి. లలో చేర్చాలని నిశ్చయమైనట్లు తెలిపారు.

మైసూరు ప్రభుత్వం 10717 మందితో కూడిన దళం ఏర్పరచదలచింది. గ్రామరక్షక బృందాలను కూడా ఏర్పాటుచేసే ఆలోచన వున్నది. ప్రత్యేక రిజర్వుదళం సంఖ్య 1½ బెటాలియన్లకు పెంచుతున్నది.

రాష్ట్రంలో రక్షణ నిధికి 20 లక్షలు వసూలు

బంగారం విలువ ఇంకా మదింపు

హైదరాబాదు, నవంబరు 14:— జాతీయరక్షణ నిధికి ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షలు వసూలైంది.

ఇందులో 14 లక్షలు ముఖ్యమంత్రికి, ప్రధాన కార్యదర్శికి అందాయి. మిగిలిన 6 లక్షలు జిల్లా అధికారుల ద్వారా అందింది.

రక్షణ నిధికిచ్చిన బంగారం విలువ ఇంకా మదింపు చేయబడుతున్నది.

బర్మా సరిహద్దు ప్రాంతాల తనిఖీ

ఉన్నత సైనికాధికారుల హడావుడి ప్రయాణం

రంగూన్, నవంబరు 14: బర్మా ఉన్నత సైనికాధికారులు నిన్న హడావిడిగా, ఇటీవల భారత చైనా సేనలకు సంఘర్షణ జరిగిన, త్రిదేశ సరిహద్దు ప్రాంతానికి వెళ్ళారు.

ఈ విషయమై వెలువడిన అధికార ప్రకటన ఈ విధంగా వుంది. పశ్చాత్ దళం ఉప సేనాని బ్రిగేడియర్ ఆంగ్ గ్యీ విమాన దళానికి చెందిన ఒక ప్రత్యేక విమానంలో, ఇటీవల భారత చైనా సేనలకు సంఘర్షణ జరిగిన త్రిదేశ సరిహద్దు ప్రాంతానికి బయలుదేరివెళ్ళారు. విమానదళం ఉపసేనాని బ్రిగేడియర్ టామూ కిన్, నౌకాదళం ఉపసేనాని కమాండర్ తాంగ్ టిన్ కూడా గ్రామ్ముఖ్యులను కలుసుకొని వెంట వెళ్ళారు.

సరిహద్దుకు ఆవలివైపున ఆ రెండు దేశాలకూ సంఘర్షణ జరుగుతూ వున్నందున ఇవతలి పరిస్థితి ఎటూ వుందో తెలుపుచేయటం అవసరం అయింది.

ప్రధాన మంత్రికి అందిన మొత్తం

న్యూఢిల్లీ, నవంబరు 13. జాతీయ రక్షణనిధికి గాను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు నేడు రు 27 లక్షల 76 వేల నగదు 11742 గ్రాముల బంగారము అందింది.

ఈ మొత్తంలో శ్రీ నెహ్రూకు యింతవరకు మొత్తం 180 262 28 లక్షల రొక్కము, 88551 గ్రాముల బంగారము లభించింది.

భారత్-చైనా యుద్ధం

లండన్, నవంబరు 13: భారత్, చైనాలమధ్య సరిహద్దులనుగూర్చిన తగాదా శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశం లేకపోలేదని జపాను ప్రధానమంత్రి శ్రీ హయాటో ఇకేడా నేడు ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

"భారతదేశం, చైనాలు ఈ సమస్యను అటూ శాంతియుతంగా పరిష్కరించుకోగలవనే నేను ఆశిస్తున్నాను" అనికూడా ఆయన అన్నారు.

ఇప్పుడు చైనా భారతదేశాలమధ్య జరుగుతున్న సంఘర్షణ పెద్దయుద్ధంగా పరిణమించిందనే తాను అనుకుంటున్నానని, ఇప్పుడు ఈ విషయంలో జపాను ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదని కూడా ఆయన చెప్పారు.

భారత్ పాకిస్తాన్ సంబంధాలను గూర్చి మాట్లాడుతూ, ఆ రెండుదేశాలు చైనాకు ఆపరా లభించిన పద్ధతిలో తమ తగాదాలను పరిష్కరించుకోవాలని శ్రీ ఇకేడా సూచించారు.

దండయాత్రను ఎదుర్కొనడానికి

సైనిక సహాయం పట్ల శ్రీ నెహ్రూ వైముఖ్యం

పార్లమెంటు సభ్యులతో గోష్ఠి: రష్యా వైఖరిలో మార్పునుగూర్చి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 14: చైనా దండయాత్రను ఎదుర్కొనడానికి ఆయుధ సహాయాన్నే గాని, సైనిక సహాయాన్ని ఆమోదించడానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పూర్తిగా వైముఖ్యాన్ని ప్రదర్శించినట్లు తెలుస్తున్నది.

మొన్న సోమవారంనాడు కాంతి నుండి కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. వారు పాకిస్తాన్‌ను గూర్చి ఎత్తగా, ప్రధాన మంత్రి, ఆయుధ సహాయానికి చైనా సహాయానికిన్నూ తేడాను వారికి వివరించి చెప్పినట్లు ఆయుధ సహాయం తీసుకోడం భారతదేశం తటస్థ విధానానికి అనుకూలం అని వివరించినట్లు తెలుస్తున్నది.

ఆయుధ సహాయాన్ని తీసుకున్నంత మాత్రంతో ఏ సైనిక కూటంలోను చేరినట్లు కాదని ఆయన అన్నారట.

చైనా దండయాత్ర విషయంలో రష్యా వైఖరినిగూర్చి కూడా ఆయన వివరించారు. రష్యా యుద్ధవిరమణను కోరుతున్నా, ఆ యుద్ధవిరమణ పరోక్షక మైన ప్రాంతపరిధినుగా అమలుపరించి వెళ్ళాలని రష్యా కోరడం సహజమైనదే విషయంగా ఆయన పేర్కొన్నారట.

—వి. పి. ఏ.



కొన్ని సంవత్సరాలుగా ఈ చిన్నపిల్లలు ఇద్దరూ ప్రధాని నెహ్రూను కలుసుకొనడం అలవాటు. పువ్వులు, కాము చిత్రించిన చిత్రాలతో "చాచా" నెహ్రూను ప్రతికోజు ఉదయం కలుసుకొనే ఈ పిల్లలు ఇద్దరూ ప్రధాని జన్మ దినోత్సవ సందర్భంలో (నవంబరు 14) తమ సొంత ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బును జాతీయ రక్షణ నిధికి ప్రధానికి సమర్పించారు.

వారాంతంలోగా కేంద్ర మంత్రివర్గంలో మార్పులు

మంత్రులను, ఉపమంత్రులను, సహామంత్రులను తగ్గించే సూచన

పదవీ విరమణ సలహాదారుగా జనరల్ థోరట్: బ్రిటన్ నుంచి నిపుణులు

(ఆంగ్లపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబరు 14:

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి రేపు వారాంతానికి ప్రకటన జరుగవచ్చునని తెలుస్తున్నది. మంత్రుల, ఉపమంత్రుల, సహాయమంత్రుల సంఖ్య తగ్గవచ్చు. మంత్రిమండలి సభ్యులమధ్య సంబంధాలలోవున్న బలహీనతగురించి ప్రధానమంత్రికి బాగా తెలుసు. కాబట్టి ఈ మార్పులు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి అంటున్న వార్తలుబట్టి 5 గురు మంత్రులు, సుమారుగా ఉపమంత్రులు, సహాయమంత్రులు, పరిపాలనకు సంబంధించని ఇతర కార్యక్రమాలను స్వీకరించాల్సిందిగా కోరబడగలరని తెలిసింది.

అనివార్యంగా వుండిపోయిన రక్షణ శాఖను పటిష్ఠంచేసి పరిపుష్టం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి. క్రొత్త రక్షణ మంత్రిగా శ్రీ చవన్ ఈ వారంలోనే పదవి స్వీకరిస్తారు. జనరల్ థోరట్ ఆయనకు సలహాదారుగా వుంటారు. పదవీ విరమణచేసిన ఎయిర్ వైస్ మార్షల్ శ్రీ లాల్‌ను తిరిగి పిలిచి విమానాల కొనుగోలు బాధ్యతను అప్పగించారు. కృష్ణ మీనన్‌కు ఉద్యోగపట్ల సుముఖభావం వుండేదికాదు. విదేశాలలో మన కార్యాలయాల సైనిక విభాగ అధికారులుగా పంపబడినవారిలో చాలామంది పిలిపించబడుతున్నారు.

తేలికరకం ఆయుధాల ఉత్పత్తి అనుకున్నంతగా అభివృద్ధిగా ఏమీలేదు. ప్రపంచ యుద్ధకాలానికి ముందే అరిగిపోన్న ఫ్యాక్టరీలు పని చేసేవి. అని బాగా విస్తరించబడాయి పైగా క్రొత్త కర్మాగారాలుకూడా నిర్మించారు.

భారతదేశానికి, మునుముందు కొనలసిన రక్షణసామగ్రి, ఆయుధాలు గురించి బ్రిటన్, అమెరికన్, సైనిక ప్రతినిధి వర్గాలు ఇక్కడ పరిశీలనలు జరుపుతున్నవి. వీటి ఫలితంగా సమన్వయ పరచబడిన జాబితాఒకటి సమర్పించ బడవచ్చు.

ఆయుధ విషయాలలో బాగా తెలిసిన ఇద్దరు బ్రిటిష్ నిపుణులుమనభారతదేశపు సలహా ఇచ్చేందుకు గాను నిలిపించే ఆలోచనవున్నది. భారత-అమెరికా న్యూక్లియర్ సహకారంగురించిన విస్తృత చర్చలు జరుగుతున్నవని అమెరికా రాయబార కార్యాలయం ప్రతినిధి చెప్పారు. చెల్లింపు, పర్యవేక్షణ, అమెరికన్ చట్టాల ప్రకారమే జరిగినా, భారతీయ భావాలను దృష్టిలో వుంచుకుంటారు.

డా॥ సి. వి. రామన్

చెన్నపురి, నవంబరు 13: ప్రపంచ ప్రసిద్ధిచెందిన 'విజ్ఞానశాస్త్రి' సర్ సి. వి. రామన్ ఎన్నికోబడినారు. ఈ సభ బ్రసెల్స్‌లో పనిచేస్తున్నది.

బాండుంగ్ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 13: రెండవ బాండుంగ్ సమావేశ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సన్నాహ సమావేశం జరుగుతుందో లేదో ఇంతవరకు స్పష్టం కాలేదని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ఒకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పడిచేశారు.

సమావేశం జరిగి ఆహ్వానింపబడిన రాజ్యాలలో అధికసంఖ్యాక రాజ్యాలు సమావేశంలో పాల్గొనేట్లయితే భారతదేశంకూడా పాల్గొనటానికి సిద్ధంగా వుంటుందని వారు తెల్పారు.

దౌలత్ బేగ్ ఒల్డీ ఎవరిచేతుల్లోవుంది!

ఆ స్థావరం తమ వశం కాలేదని చైనా ప్రకటన: యుద్ధంలో స్తబ్ధత

భారత్‌కు సహాయం చెయ్యాలని నాటో పార్లమెంటులో తీర్మానం

కరాచి, నవంబరు 14:

దౌలత్ బేగ్ ఒల్డీని చైనా ఇంకా ఆక్రమించుకోలేదని, చైనా సైన్యాలు పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్‌లో ప్రవేశించలేదని కరాచీలోని పెకింగ్ రాయబారి కార్యాలయం నేడు ఒక ప్రకటన చేసింది.

పాకిస్తాన్‌లోని చైనా రాయబారి శ్రీ హిస్సింగ్, పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. దహ్లాన్‌ని నిన్న కలుసుకుని మాట్లాడారు. అనంతరం ఈ ప్రకటనను చేశారు.

దౌలత్‌బేగ్ ఒల్డీని గురించి, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో చైనాసైన్యాలు ప్రవేశించడాన్ని గురించి ప్రకటింపబడుతున్న వార్తలన్నీ పట్టి వదంతులని పాకిస్తానుకు, చైనాకువున్న పరామర్శాన్ని తెడగొట్టడానికి కొందరు ఇట్టివార్తలను ప్రచారంలోకి తెస్తున్నారని చైనా రాయబారి కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

చైనా-పాకిస్తాన్ సరిహద్దుల సరిహద్దులన్నిగూర్చి మంతనాలు జరుపుతూ పరిష్కరించుకుంటున్నట్టుగూడా ఈ ప్రకటనలో వుంది.

నీఫా, లడక్‌లలో పోరాటంలో స్తబ్ధత

నీఫా, లడక్ రంగాలలో నిన్నటి రోజున పోరాటం ఏమీ జరగలేదని, పరిస్థితి స్తబ్ధంగావున్నదని భారత రక్షణశాఖవారు ప్రకటించారు.

అయితే మనసైన్యాలు ఈ రెండు రంగాలలోను గస్తీచర్యలు బాగా కొనసాగించాయని, ఎక్కడాచైనావారిత్ఘర్షణ జరగలేదనికూడా రక్షణశాఖ ప్రకటన తెలియజేస్తున్నది.

నీఫాలో జంగ్, పలాంగ్ ప్రాంతాలలోను, లడక్‌లో చుషూల్ ప్రాంతంలో ఈ గస్తీ చర్యలు కొనసాగుతున్నాయి.

ఇప్పుడు చైనా యుద్ధాన్ని మానివేశారు అని అడగా, "అది రాజకీయాలకు సంబంధించింది" అని రక్షణ శాఖ ప్రతినిధి సమాధానం చెప్పారు.

జాతీయ రక్షణ సంఘం సమావేశం ఎప్పుడు జరుగుతుంది అనగా, ఒకటి రెండు రోజులలో ఆ విషయమై ప్రకటన వెలువడుతుంది అని ఆయన చెప్పారు.

సరిహద్దు సైనికులకు పుస్తకాలు; పత్రికలు

నాగపూర్, నవంబరు 14: శాంతిభద్రతల్లో పోరాడుతున్న భారత జవాన్లకొరకు ప్రజలు సమర్పించిన పుస్తకాలు, పత్రికలను స్వీకరించటానికి ఇచటి ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయంలో 'పుస్తక బ్యాంకు' తెరువబడింది.

బ్యాంకు తెరచిన కొద్ది గంటల్లోనే పెక్కుమంది ప్రజలు వివిధ భాషల్లోని పుస్తకాలను అందజేశారు. స్థానిక పుస్తక డిపో యజమానులు రు 500 ఖరీదైన పుస్తకాలను విరాళ మిచ్చారు. జవాన్లకు విరాళంగా యివ్వనున్న పుస్తకాలను ముద్రణా వ్యయానికి అమ్మనున్నామని వారు ప్రకటించారు.

వశాంతి చిహ్నమున్ని" ప్రారంభించిట్లు అని అడగా, "అది రాజకీయాలకు సంబంధించింది" అని రక్షణ శాఖ ప్రతినిధి సమాధానం చెప్పారు.

జాతీయ రక్షణ సంఘం సమావేశం ఎప్పుడు జరుగుతుంది అనగా, ఒకటి రెండు రోజులలో ఆ విషయమై ప్రకటన వెలువడుతుంది అని ఆయన చెప్పారు.

భారత్‌కు తోడ్పాటు: నాటో పార్లమెంటులో తీర్మానం

పారిస్‌లో జరుగుతున్న నాటో పార్లమెంటు సమావేశంలో బెల్జియం ప్రతినిధి భారత్‌కు పశ్చిమ రాజ్యాలు తోడ్పడాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. "భారతదేశం స్వతంత్రదేశం అదేశంమీద చైనా దండయాత్రచేసింది. ఏ స్వతంత్ర దేశంమీద ఎటువంటి దండయాత్ర చేసినా, అఖిల స్వతంత్ర ప్రపంచము ఆ రాజ్యానికి తోడ్పడాలి" అని ఆ ప్రతినిధి తమ తీర్మానంలో పేర్కొన్నారు.

ఎయిర్ ఇండియా పై లెట్లు విడుదల

సైన్యంలోను, అనుమంగిక విమాన బలంలోను పనిచేసేందుకు పిలుగా ఎయిర్ ఇండియావారు తమ పైలెట్లలో కొంతమందిని విడుదలచేశారు. ఇట్లా విడుదల అయినవారు సైన్యంలో చేరదలచి వుంటుంది కాబట్టి వారు ఉద్యోగంలో వున్నట్లే లెక్కచేయబడుతుంది. వీరు సైన్యంలో పనిచేస్తున్నంతకాలమూ జీతంలో ఏమన్నా వేదాలువుంటే, ఆ వేదాను ఎయిర్ ఇండియావారు భరిస్తారు.

సిక్కిం మాజీ సైనికుల నిర్ణయం

భారతదేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్టపరిస్థితి తాము కూడా భారత సైన్యంలో చేరి శత్రువుతో పోరాటానికి సంసిద్ధులై వున్నట్లు సిక్కిం మాజీ సైనికులు చేరి రేడియోలో, పత్రికలో గాని, ఎక్కడైనా సరే తాము భారత సైన్యంలో చేరిన శత్రువును ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నట్లు పేర్కొన్నారు.

క్యూబా సమస్యాపరిష్కారానికి థాంట్‌కు కొత్త ప్రతిపాదనలు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), నవంబర్ 14:

క్యూబా సమస్య పరిష్కారానికి సోవియెట్ రష్యా, క్యూబాలు విడిచి కొన్ని ప్రతిపాదనలను నిన్న ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌కు అందజేసినట్లు సమితి ప్రతినిధి వెల్లడించారు.

క్యూబాను బెదిరించే చర్యలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ తనిఖీ చెయ్యడానికి ఉద్దేశించిన పథకం ఇంకా అనిశ్చితంగానే వున్నదని, రెడ్‌క్రాస్ తన వైఖరిని యింకా విశదపరచలేదని ఆయన అన్నారు.

పార్లమెంటు కార్యక్రమం

కొన్ని బిల్లుల పరిశీలన వాయిదా, కేంద్రనిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 13: ఇరువదకొన్ని బిల్లుల పరిశీలనను మరొక పార్లమెంటు సమావేశానికి వాయిదా వేయాలనికి కేంద్రప్రభుత్వం నేడు నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది.

ప్రస్తుత సమావేశంలో పరిశీలించవలసిన బిల్లులలో అధికారభాషా బిల్లు వున్నది. చిన్నబిల్లుల పరిశీలనకూడా వాయిదా వేయబడుతున్నది.

ఈ నిర్ణయంవల్ల ప్రస్తుత పార్లమెంటు సమావేశం నిర్ణీత సమయానికి ముందు గానే పూర్తవుతుంది. డిసెంబర్ మధ్యప్రాంతంవరకు సమావేశం పూర్తవుతుందని ఇదివరలో అనుకున్నారు.

క్యూబాలో అమెరికా సంస్థ అధినేత అరెస్టు

హవానా, నవంబరు 14: అమెరికా న్యూయార్కు పట్టణపు అధినేతను తాము అరెస్టు చేసినట్లు క్యూబా కాంతిభద్రతల రక్షణశాఖ నిన్న ప్రకటించింది.

పంజాబ్‌రాష్ట్రానికి గవర్నరుగా విజయలక్ష్మి

రాష్ట్రపతి భవనం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 14: శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను, డాక్టర్ పి. సుబ్బరాయన్ ప్రభుతులను ఏర్పడిన వారిలో పంజాబ్‌రాష్ట్రానికి గవర్నరుగా నియమించినట్లు నేడు ఇక్కడ రాష్ట్రపతి భవనంనుండి ప్రకటించబడింది.

చందాదారులకు మనవి

చందాల వసూలుకు పంపిన బిల్లు తిరిగి వచ్చిన అర్థర్లు పంపువారు తమ చందా నెంబరు ఉదహరించవలెనని కోరుచున్నాము. అట్లు ఉదహరించిన మని అర్థర్లు వెంటనే నమోదుచేసుకొనుటకు వీలగును. కనుక విధిగా చందా నెంబరు ఉదహరించవలెనని కోరుచున్నాము.

మేనేజరు.
ఆంధ్ర పత్రిక.

కోరుమామిడి గ్రామమునందలి బాధవ భూమి అమ్మకము

నా వాటా స్వంతగరీతాలాలు తమరు చెర్వు మెర్కు అనే ఉడ్పు భూమియందలి ఈ దిగువ నెంబర్లు అమ్మబడును. కావలసినవారు క్రయ రేటు వ్రాయుతూ ఈ క్రింది ఎడ్రసుకు వ్రాయవలెను

సర్వే నెంబరు	167	3 యు. 86 ట్లు
,,	188	2 యు. 50 ట్లు

తెన్నాప్రగడ వెంకటరాజేశ్వరరావు, కొవ్వూరు (West Godavari Dt.)

మశూచి మరణానికి దారి తీయవచ్చును

మశూచి అంధత్వానికి దారి తీయవచ్చును

మశూచి మిమ్ము కురూపులుగా చేయవచ్చును

వెంటనే టీకాలు వేయించుకొని

మిమ్ములను, మీ కుటుంబాలను

సంరక్షించుకోండి

జాతీయ మశూచి నిర్మూలనోద్యమం

ఆరోగ్య మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వము

DA 62/399

ప్రకటన

డాక్టర్ పి. ఎస్. లోకనాథన్, దిగువ తెలిపిన ప్రాంతాలలో దిగువ తేదీలలో పర్యటిస్తారు

20-11-62 గుంటూరు ఉ॥ 9 నుండి 1 గం॥ వరకు, సా॥ 3 నుండి 6 గం॥ వరకు	గుంటూరులోని కమర్షియల్ టాక్సు ఆఫీసర్ కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.
21-11-62 నెల్లూరు సా॥ 3 నుండి 6 గం॥ వరకు	నెల్లూరులోని కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.
23-11-62 చిత్తూరు ఉ॥ 8 నుండి 11 గం॥ వరకు	చిత్తూరులోని కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.
24-11-62 అనంతపురం ఉ॥ 9 నుండి 12 గం॥ వరకు	అనంతపురంలో కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.
25-11-62 ఆదోని ఉ॥ 8 నుండి 11 గం॥ వరకు	ఆదోనిలోని కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.
25-11-62 కర్నూలు సా॥ 4 నుండి 7 గం॥ వరకు	కర్నూలులోని కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయంలో వ్యాపార సంస్థల సభ్యులతో సమావేశం.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించిన యీ క్రింద యివ్వబడిన పనులకై రిజిస్టర్డు కంట్రాక్టరులనుండియు, మరియు ఇంజనీరింగు సంస్థలనుండియు టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరు పట్టికలు, ఫారములు మొదలగునవి పబ్లిక్ వర్క్సు శాఖ సూపరింటెండింగు యింజనీరు, నాగార్జునసాగరు ఎడమకాలువ సర్కిల్, మిర్యాలగూడ కార్యాలయమునుండి క్రింద యివ్వబడిన పనుల నెం. 1 నుండి 3 వరకు సెట్టు ఒకటికి రూ॥ 16-32 మరియు నెం. 4 పనికి సెట్టు 1 కి రూ॥ 8-16 అమ్మకపు పన్నుతో సహా బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, మిర్యాలగూడెం, వారు కూడు డ్రాఫ్టు రూపములో చెల్లించి తేదీ 5-12-1962 తరువాత కార్యాలయము పని చేయు దినములలో ఉదయము 11-00 గం॥ నుండి సాయంత్రము 4-30 గం॥ వరకు పొందవచ్చును.

టెండరు పత్రములు కోరుచు వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు తేది 30-11-1962 లోగా చేరవలయును. బ్యాంకు డ్రాఫ్టు లేకుండా పంపిన దరఖాస్తులు రద్దు చేయబడును.

టెండర్లు 15-12-1962 తేది 3-00 గం॥ వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 4-00 గం॥కు తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	పని పూర్తి కావలసిన కాలము	బయానా ధనము
	K2 – కంట్రాక్టు పద్ధతిపై (on K2 – Contract system)		
1.	హైసు 2910 వద్ద కొత్తు బ్రిడ్జి కట్టడము	12 నెలలు	రు. 3,704/-
2.	హైసు 3,600 వద్ద కొత్తు బ్రిడ్జి కట్టడము... ...	18 నెలలు	3,307/-
3.	హైసు 2668 మైలు 51 లో అండర్ టన్నల్ కట్టడము...	18 నెలలు	3,407/-
4.	మైలు 46/0 – 47/0 లో మట్టి పని	24 నెలలు	6,086/-

టెండర్లు యివ్వదలచినవారు యీ క్రింద వివరింపబడిన పత్రములను దాఖలు చేయగోరుచున్నాము.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరు యిచ్చిన వారివద్ద పని చేయుచున్న మిషనరీల పట్టిక.
3. ఇదివరలో టెండరరు పూర్తి చేసిన పనుల పట్టిక, వాటి మూల్యము మరియు గడువు.
4. టెండరరువద్ద పనిచేయుచున్న సాంకేతిక నిపుణుల జాబితా.

టెండరుకై చెల్లించిన రొక్కము ఏ పరిస్థితులలోనైనను వాపసు ఇవ్వబడదు.

సం॥ బి. సత్యనారాయణ
సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., నాగార్జున సాగర్ ఎడమ కాలువ సర్కిల్.

మిర్యాలగూడ క్యాంపు

క్రీడలు

ప్రపంచం బిలియార్డ్స్ పోటీలు:

జోన్స్‌కు ఒకే ఒక ఓటమి: "ప్లే ఆఫ్" జరిగే అవకాశం

పెర్త్, నవంబరు 14: ప్రపంచ మాజీ ఛాంపియన్ శ్రీ విల్సన్ జోన్స్ను (భారత్) ఆస్ట్రేలియా ప్రముఖుడు శ్రీ టామ్ క్లియరీ నిన్న నిక్కడ ప్రపంచం ఎమెచూర్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 1808–1421 పాయింట్లతో ఓడించాడు.

ఈ పోటీలలో జోన్సుకు ఇదే మొదటి ఓటమి.

ఈ టోర్నమెంటులో ఒక్క ఓటమి మాత్రమే చవిచూచిన ఆటగాడు మరొక్కరే ఉన్నారు. ఆయన బాబ్ మార్టల్ అనే ఆస్ట్రేలియను. ఈయన ఈ టూర్నమెంటులో ఇంకొక్క పోటీలో మాత్రమే నెగలవలసి వుంది. ఇంగ్లండు ఛాంపియన్ శ్రీ హెర్బర్ట్ బీథమ్‌తో ఆయన నేడు పోటీ చేస్తున్నారు. ఇందులో కనుక మార్టల్ గెలుపొందితే జోన్స్–మార్టల్ లకు కడపటి (ప్లే ఆఫ్) పోటీ జరుగుతుంది. అందులో నెగ్గినవారు ప్రపంచ ఛాంపియనులన్నమాట.

1958 లో శ్రీ జోన్స్ ప్రపంచం ఛాంపియన్‌షిప్ సాధించి వున్నారు. సోమజాన్ చెనీ అనే మరొక భారతీయుడు కూడా ఈ టోర్నమెంటులో పాల్గొని వున్నాడు.

ఏకధాటిని 315 పాయింట్లు

నిన్నటి మ్యాచీలో శ్రీ క్లియరీ ఒక సందర్భంలో ఏకటాకిగా (ఒక చేతిలో) 315 పాయింట్లు సాధించి వున్నారు. ఇది ఈ సంవత్సరపు టోర్నమెంటుకు రికార్డు. శ్రీ జోన్స్ ఒక సందర్భంలో బరసగా 282 పాయింట్లు గడించి వున్నారు.

ఈతపోటీలకు సర్వం సిద్ధం

ట్రివేండ్రం, నవంబర్ 14: నవంబర్ 15 వ తేదీనుంచి 18 వ తేదీవరకు యిక్కడి 19 వ జాతీయ ఈత, వాటర్ పోలో పోటీలు నిర్వహించడానికి సర్వ సన్నాహాలు పూర్తి అయినవి.

ఆంధ్ర, రైల్వేస్, కేరళ, ఉత్తర ప్రదేశ్, బొంబాయి, ఢిల్లీ, ఒరిస్సా, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లనుంచి 31 మంది స్త్రీలు, 38 మంది జూనియర్ లతో సహా 178 మంది పోటీదార్లు ఈ పోటీలలో పాల్గొంటారు.

ఆరు లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించబడిన ఈతకొలనులో పోటీలు జరుగుతాయి.

ఏలూరు వ్యాయామ సంఘం

ఏలూరు, నవంబరు 13: పిల్లింగరాజు వెంకటరమణయ్య స్మారక వ్యాయామ సంఘం నిర్వహణ పథకానికి క్రింది కార్యకర్తలు ఇరువురు ఎన్నికైనారు:

అధ్యక్షులు– మోతే వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు– కమ్మల వీరాస్వామి, పయ్యావరాజు గోపాలకృష్ణంరాజు, కోశాధ్యక్షులు: మోతే అంజరత్నం, రాజకుమార్, ప్రధాన కార్యదర్శి: కమ్మల సుబ్బయ్య, సహాయ కార్యదర్శి– మోర్త జనార్దనరావు, తొమ్మిది మంది సభ్యులు. (స్వ. వి.)

బెంగుళూరు, నవంబరు 13: రుంజీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు సందర్భంగా దక్షిణ మండలం, కేంద్ర మండలం మధ్య పోటీ వచ్చే జనవరిలో బెంగుళూరులో జరుగుతుంది.

మైసూరు రాష్ట్ర క్రికెట్ సంఘం జాతీయ రక్షణ నిధికి ప్రస్తుతానికి 5,001 రూపాయలు సమర్పించింది.

రోజా పుష్ప లేహ్యము

ఆతీక్షం, గర్భవాతం, మలబద్ధం, హరించి వక్కగా విరోచనము తీర్చుశక్తి కలిగించును. 15 తు॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0

మా కొట్టలగాను, కాలంధరు ఉచితం.

పి. శి. వీ. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జల్లా.

ప్రకటన

మెసర్సు పి. వి. వి. యస్. యమ్. ప్రొడక్షన్స్, మద్రాసు ఆఫీసు మేనేజరుగా వుంటున్న శ్రీ జె. ముక్కలింగం 25-10-62 తేదీనుండి మా వద్ద పనిచేయుటలేదు. గనుక శ్రీ జె. ముక్కలింగంగార్కి మా ఆఫీసుకు ఏవిధమైన సంబంధంలేదని యిందు మూలముగా ఎల్లరకు తెలియజేయడమైనది. P.V.V.S.M ప్రొడక్షన్స్, మద్రాసు, 25-10-62.

టెండరు నోటీసు

మదనపల్లి మునిసిపాలిటీ

మదనపల్లి మునిసిపాలిటీకి కావలసిన బైడింగు ప్రింటింగుపనులు చేయుటకున్ను, సైకిళ్ళ సరీసామగ్రి సప్లయి చేయుటకున్ను యీ క్రింది సంతకముదారునికి చే 20-11-62 తేదీన సా॥4 గం॥లకు లేక ముందుగ సీలు వేసిన టెండర్లు అందుకొనబడును. టెండర్లు నిర్ణయించిన ఫారములలోనే వుండవలెను. సదరు ఫారములు మదనపల్లి మునిసిపల్ ఆఫీసులో లభించును. టెండర్ల నెంటపెడెక్కొక్క కేటగరీకి రు.50/ లవంతునలెక్కన్నొక్కు డిపాజిట్టు చేయవలెను. టి. ఛానప్ప, కమిషనర్ & స్పెషలాఫీసర్, మదనపల్లి

మార్కెటు వరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 14: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. నువ్వుబియ్యం	63/80
2. కొబ్బుబియ్యం	47/50
3. అక్కుళ్ళుబియ్యం	55/59
4. నంబరు 19 బియ్యం	50/55
5. గొట్టిబియ్యం	46/47
6. నెం. 24 బియ్యం	67/68
7. ఎస్. ఇ. కే. బియ్యం	64/65
8. కనుమ బియ్యం	60/61
9. కె. 12 బియ్యం	63/64
10. ఫిరీ భోగాలు బియ్యం	61.00
11. తెల్ల జొన్నలు	50/58
12. దాప్సి జొన్నలు	38/44
13. పచ్చ జొన్నలు	37.50/38
14. పసుపు	165/178
15. కందులు	62/64
16. ఎర్ర కందులు	59/61
17. పెసలు	47.50/48.50
18. మినుములు	66/74
19. లంకలు	
20. శనగలు	49/52
21. ఉలవలు	34.50/35
22. బెల్లము	69/75
23. మిర్చి	280/338
24. చింతపండు	75/112
25. ఉల్లిగడ్డ	14/20
26. గోధుమలు	65/75
27. ఎర్ర గోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	69/71
30. నువ్వులు	100/120
31. ఇలాతి పలుకు చిన్నవి	60/75
32. ఇలాతి పప్పు పెద్దది	106/107
33. ఆముదాలు	61.50/62.50
34. వత్తి గింజలు	40.00
35. నూనె	17.75
36. పెద్ద కందిపప్పు	83/84
37. చిన్న కందిపప్పు	78/81
38. పెసరపప్పు	104/105
39. శనగ పప్పు	66/68
40. సీర శనగ పప్పు	53/62
41. మినపప్పు	76/77
42. లంక పప్పు	53/55
43. ధనియాలు	60/62
44. ఇలాతికాయ	52/60

బంగారు మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 14: సముద్రాల రాఘులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	108.50
2. ఆభరణ చీరుల	108.75
3. నవరసు	87.00
4. వెండి 100 తులాలు	210.00
5. వెండి చిల్లర తులం	2.00

మద్రాసు

మద్రాసు, నవంబర్ 1[illegible]

నవరసు (8 గ్రాములు)	రు. [illegible].50
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 109.50
మూసా బంగారం (10 గ్రాములు	రు. 108.00
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 218.00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.25

చక్కెర

100 కి. గ్రాములు బస్తా రు.	
పాలి	109–75 టు 110-25

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్సెల్సియర్ 3 యస్. యం. ఎ. రెడి	రు. 178.50
326.80 కిలోగ్రాం	
తిరువత్తూరు (80 కిలోగ్రాం)	రు. 159.00
వేరుశనగకాయలు (మేలురకంఖండ) వేసివిపంట	70/71
(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 54—50
ఆరోవ్	రు. 53—50
రాజా	రు. 53—50

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 14:

వెండి రెడి	రు. 214.30
బంగారం	రు. 106.00
పరన్ రెడి	రు. 85.00

బంగారం వాయిదా వ్యాపారం నిషేధింపబడినది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబర్ 13: డిసెంబర్ వాయిదాధరలు ఈనెల ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.85
ముగింపు ధర	33.86

రాజమండ్రిలో కలరా

9 మంది మృతి

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, నవంబరు 13: గతరాత్రి వరకు రాజమండ్రిలో కలరాసోకి 9 మంది మరణించారని జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి అధికారులు తెలియజేశారు. చుట్టుపట్ల గ్రామాలలో కలరా సోకినవారితో సహా మొత్తం 38 మంది ఆస్పత్రిలో చేర్చుకోబడినారు. ఇంతవరకు 58 వేలమందికి కలరా ఇంజక్షన్లు వేయడమైనదని, కావలసినన్ని టి లోక్లోరీన్ రసాయనములు పడమైనదని, కలరానిరోధక ఇంజక్షనులు వేసే కృషి ఇంకా సాగుతూనే వున్నదని పురపాలక సంఘం ఆరోగ్యశాఖాధికారి తెలియజేశారు.

చైనా తప్పుడు ప్రచారాన్ని ఆరికట్టటానికి భారతప్రభుత్వం చర్యలు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో మంత్రి గోపాలరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13: భారత సమాచార బ్యూరో కాన్ఫరెన్సింగ్ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, నేడిక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ పచ్చి అబద్ధాలతో చైనా పాల్పడుతున్న విపరీత ప్రచారం దృష్ట్యా, మన ప్రచారాన్ని పటిష్ఠం చేయటానికి ప్రభుత్వం యిటీవల తీసుకున్న చర్యలను, ప్రచార యంత్రాంగాన్ని మరింత సమర్థంగా నిర్వహించటానికి యికముందు తీసుకోనదలచిన చర్యలను సమీక్షించారు.

చైనీయులకు ఒక్క టిబెట్‌లోనే 63 రేడియో కేంద్రాలు ఉన్నాయన్నారు. ఆకాశవాణి ప్రసారాలకు ఎక్కువ శక్తి వంతమైన యంత్రాలను ఉపయోగించటానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి హామీ యిచ్చారు.

పత్రికా ప్రచారాన్ని దృశ్య, శ్రవణ పూర్వకమైన ప్రచారాన్ని అభివృద్ధి పరచటానికి తీసుకుంటున్న చర్యలను కూడా శ్రీ గోపాలరెడ్డి వివరించారు. వివిధ విషయాలపైన పత్రికలకు సలహా యివ్వటానికి వాటిని అదుపు చేయటానికి పత్రికా వ్యవహారాల ముఖ్యసలహాదారును ఒకరిని వేయటానికి నిర్ణయించటం జరిగిందన్నారు.

ప్రచార విభాగాన్ని గురించి రాష్ట్రాలకు తగువిధమైన సలహాలు ఆదేశాలు యివ్వబడుతున్నవన్నారు.

తాజా సమాచారాన్ని నివేదించేందుకు ప్రత్యేక భాగంలోని ప్రాంతాలకు ఆకాశవాణి విలేఖరిని ఒకరిని పంపి ఉన్నామన్నారు.

బందరులో బంగారు వ్యాపారం బంద్

దిగుమతిసరకుల ధరల పెరుగుదల

బందరు, నవంబరు 9: చైనాతో యుద్ధం ప్రారంభించిన తరువాతి బంగారంధరలు ప్రభుత్వంచేసిన ప్రకటన దృష్ట్యా యిక్కడి బంగారం స్పెక్యులేషన్ వ్యాపారం పూర్తిగా నిలచిపోయింది. వర్తకులు బంగారం కొనటం మానివేశారు. అసలు అమ్మేందుకు ఎవరూ రావటంలేదు. బ్యాంకులో తాకట్టులో వున్న నగలు విడిపించుకోవటం జోరుగా సాగుతున్నది.

విదేశాలనుండి దిగుమతి అవుతున్నవి దాల్చినచెక్క, తమరం, కిరువాదం, పిప్పరకొమ్ము, పువ్వు, పసుపుకొమ్ము, పాంబాణి, సోడాపువ్వు మొదలైన వాటిధరలు పెరిగాయి. కొబ్బరి, కొబ్బరి నూనె, పెసలు, మినుములు, మెరప కాయలధరలు కొద్దిగా పెరిగాయి.

తుంగభద్ర ఎగువ కాలువ

హైదరాబాద్, నవంబరు 12: తుంగభద్ర ఎగువ కాలువకు వర్షాన్ని బట్టి నీటి విడుదలకు అదనముగా కోటిరూపాయలు కేటాయించారు. కేంద్రము ఇస్తున్న అదనపు సహాయంనుండి ఈ మొత్తము ఇస్తున్నారు.

వివిధ పథకాల కేటాయింపులను సర్దుబాటుచేసి పోచంపాడు ప్రాజెక్టుకు కూడా రు 40 లక్షలు యీ ఏడాదికి కేటాయించారు.

వసూళ్లుచేసే సంస్థలు: కేంద్ర ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 9: జాతీయ రక్షణనిధికి పనులు చేసే సంస్థలకు అధికారపూర్వకమయిన ఆమోదం ఇవ్వాలిన్దిగా భారత ప్రభుత్వము రాష్ట్రాలను కోరింది. జిల్లాస్థాయి అధికారులు బంగారం, రొక్కం మాత్రమే కాకుండా ఇతర వస్తువులు రూపేణా విరాళాలు వసూలు చేసే ఏర్పాట్లు చూస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, నవంబరు 16

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గము (విజయవాడనుండి రిలే) 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ అహీర్ భైరవి 7-45 మాటేటి: సితార్ 8-15 హిం. వా. 8-30 గోసవీడు షేక్ హుస్సేన్ సాహెబ్, బృందం: నాదస్వరం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీసంసార్ 1-30 మాస్టర్ పీతార్ 2-00 బి పలె 2-10 ఉ. వా. 2-20 బి పలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (పాం. వా. 6-15 మరాఠీ క్రోతలకు 7-15 గాంధీజీ 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-30 ఆంగ్ల ప్రసంగం 8-45 కర్ణాటక సంగీత కచేరీ 9-15 ఉ. వా. 9-30 వత్తులలో సందడి నాటిక 9.45 (ఉర్దూ) 10-15 డి. కె. దతార్: బడెలిన్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ పలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ పలె 9 00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ పలె 12-10 ఎస్. శ్రీనివాస్ వేణువు 12-30 ఎ పలె 1-00 కె. శాంత 1-30 ఎ పలె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ పలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ పలె 9-15 వీణోత్సవ: వాద్యచిత్రం నిలయ విద్యాంసులు 9-30 ఎ పలె 9-45 గోసవీడు షేక్ హుస్సేన్ సాహెబ్, బృందం నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార తరంగిణి, 7-15 గాంధీ మార్గము, 7-30 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ నాద్య బృందము సహా, 8.15 హిం. వా. 8-30 హైదరాబాద్ పలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్ర గానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు (ప్రసంగము), 12-10 వాద్య సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 ఎస్. శేషాచార్యులు: వీణ, 1-30 గీత మంజరి, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 (పాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం స్త్రీలకు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8-45 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 9-15 బజేసలాం ఆలీఖాన్ తుమ్రీ, 9-30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9-45 ఎస్. శేషాచార్యులు: వీణ, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం, 6-50 తుది స్పాడల్ గళ్, 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 త. వా. 7.30 తిరుచ్చిపలె, 8-00 మధురగీతం, 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు, 1-00 హిందూస్థానీ సంగీతం విజిజోగ్: పరోలిన్, 1-30 గానమంజరి. 1-45 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 విరామ సంగీతం, 2-45 పాఠశాలలకు, 3-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 క్లారినెట్: నిలయ విద్వాంసులు, 5-45 గాంధీ అంజలి (తిరుచ్చినుండి రిలే) 6-00 భజన్, 6-05 పాంతీయ శైలిదిగళ్, 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-10 త. వా. 7-30 బి పలె, 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-45 విరామ సంగీతం, 9.00 వాద్యగోష్ఠి, 9-15 కదంబం, 9-30 మెల్లిశై మేటుగళ్, 9-40 సంగీత అమృతం–మధుర మణి అయ్యర్, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ పలె 7 15 సంగీత మంజరి 7-30 లలితా సహస్రనామం: అమృత నందయోగి 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 49.30 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ పలె 1-00 మాడర్ నిక్షి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 మెల్లిశై 2.40 ప్రసార సమాప్తి.

(211.3 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ పలె 6-15 వాతావరణ సూచన 6-25 కార్యక్రమ వివరణ 6-30 కర్నాటక్ వాద్యగానం 7-15 సంగీతమాల 7-30 నాదస్వరం వెంకటస్వామినాయుడు: పరోలిన్ 9-15 అంగ్ల ప్రసంగం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

ఉస్మానియా యం. బి. బి. ఎస్ బి. డి. ఎస్ ఫలితాలు

హైదరాబాద్, నవంబరు 13: ఉస్మానియా విశ్వవిద్యాలయం అక్టోబరులో నిర్వహించిన యం. బి. బి. ఎస్. I, II, ఫైనలు, బి. డి. ఎస్. I, II, III పరీక్షలలో ఈ క్రింది నంబర్లగల అభ్యర్థులు వుత్తీర్ణులైనారు,

యం. బి. బి. ఎస్. I

ఈ క్రిందివారు ప్యాసయినవారు: 27 29 40 46 49 60 84 90 92 93 137 139 166 168 178 213.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు: 3 4 7 16 17 23 31 32 43 34 36 37 38 41 43 52 53 54 55 56 57 64 65 67 69 71 72 75 టు 77 79 94 టు 96 98 99 101 102 105 108 109 112 113 115 టు 122 128 132 140 టు 142 185 టు 194 196 197 198 200 టు 210 214 215.

అనాటమీలో మాత్రం ప్యాసయిన వారు: 6 9 74 86 134 149 150 157 160.

ఫిజియాలజీలో మాత్రం ప్యాసయిన వారు: 10 19 22 42 45 47 50 70 81 85 87 136 164 165 167 169 174 175 182 211 212.

యం. బి. బి. యస్ II

ప్యాసయినవారు: 221 222 224 225 232 235 242 245 247 249 252 254 255 263 264 276 281 285 289 292 294 295 302 303 304 315 317 322.

పరీక్ష పూర్తి చేసినవారు: 216 217 219 223 227 228 229 230 231 234 237 238 243 244 246 250 251 256 257 258 259 261 265 టు 268 270 271 273 274 284 286 288 290 291 297 టు 300 305 306 307 310 311 318 314 324 329 33, 331.

క్రిందివారు వారి నెంబరుకు ఎదురుగా ఇచ్చిన గ్రూపు (ల)లో ప్యాసయినవారు:

నంబరు: 232 (3) 236 (4) 238 (3 4) 242 (1 3 4) 243 (2 3 4) 244 (1 3) 245 (1 3 4) 249 (2 3 4) 254 (1 2 3) 255 (2 4) 258 (1 3) 262 (1 3) 270 (1) 271 (2 3 4) 277 (3 4) 278 (2 3 4) 285 (1 3 4) 287 (1 2 4) 296 (2 3) 308 (2 4) 309 (1 4) 312 (1 4) 325 (3 4) 326 (2 3) 327 (2 3 4) 328 (3).

గ్రూపు: (1) మెటీరియా మెడికా అండ్ ఫార్మకాలజీ.

గ్రూపు: (2) పాథాలజీ, బాక్టీరియాలజీ.

గ్రూపు: (3) ఫారన్సిక్ మెడిసిన్.

గ్రూపు: (4) సోషల్ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్.

యం. బి. బి. యస్ ఫైనల్

ఈ క్రిందివారు ప్యాసయినవారు: 323 325 329 357 359 360 361 378 384 386 389 390 402 403 404 408 409 410 411 412 413 419 422 424 426 431 437 439 443 446.

పరీక్ష పూర్తి చేసినవారు: 333 340 341 348 టు 356 363 363 టు 369 372 374 టు 376 379 టు 383 391 392 394 395 398 399 401 405 టు 407 415 417 418 420 423 427 432 433 434 441 442 444 451.

క్రిందివారు వారి నెంబరుకు ఎదురుగా ఇచ్చిన గ్రూపు (ల)లో ప్యాసయినవారు:

నంబరు: 332 (3) 336 (4) 338 (3 4) 342 (1 3 4) 343 (2 3 4) 344 (1 3) 345 (1 3 4) 349 (2 3 4) 354 (1 2 3) 355 (2 4) 358 (1 3) 362 (1 3) 370 (1) 371 (2 3 4) 377 (3 4) 378 (2 3 4) 385 (1 3 4) 387 (1 2 3) 388 (2 3) 393 (2) 396 (3 4) 397 (1 4) 400 (1 2) 421 (4) 425 (2 4) 428 (1 3 4) 429 (1 3 4) 430 (4) 435 (3 4) 436 (4) 438 (1 3 4) 445 (1 2 3).

గ్రూపు 1: మెడిసిన్.

గ్రూపు 2: సర్జరీ.

గ్రూపు 3: [illegible], గైనకాలజీ.

గ్రూపు 4: ఆర్థోపెడిక్స్.

బి. డి. ఎస్ I

ఈ క్రిందివారు ప్యాసయినవారు: 1, 2 3.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు. 5 టు 11.

బి. డి. ఎస్ II

నెం 16 ప్యాసయినవారు.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు; 20 23 టు 31.

ఈ క్రిందివారు వారి నెంబరుకు ఎదురుగా ఇచ్చిన గ్రూపు (ల) లో ప్యాసయినవారు:

నెంబరు 12 (1 2 4 5) 13 (1) 14 (1 2 4 5



మన సరిహద్దుల రక్షణ

పర్వతాలపై లోగడ మానవులు ప్రవేశించడానికి ఎంత మాత్రం వీలుగాని ప్రాంతాలలో కూడా ప్రాచీనమైన, మహోన్నతమైన మన మాతృదేశ సరిహద్దుల రక్షణకుగాను సైనిక దళాలు నెళ్ళడానికి వీలుగా రోడ్లు నిర్మించబడుతున్నవి.

జీవనాదులనదగిన, అతి ముఖ్యమైన ఈ రహదారులు సరిహద్దుల రక్షణకు అత్యవసరమైనవి. వీటి నిర్మాణంలో ముఖ్యంగా వినియోగించబడుతున్నది సిమెంట్.

ఈ రహదారుల నిర్మాణం అతి క్లిష్టం కనుక ఇంజనీరులు మేలి రకమైన వస్తువులను మాత్రమే వాడుతున్నారు.

మెలిరకం కట్టడాల నిర్మాణానికి మేలిరకపు వస్తువులను ఎన్నుకొనేటప్పుడు తమకు డాల్మియా సిమెంట్‌ను మాత్రమే ఎన్నుకుంటారు.

డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్

డాల్మియాపురం (మద్రాసు స్టేట్)

హెడ్‌ఆఫీసు : 4, సింధియా హౌస్, న్యూఢిల్లీ-1.

DALMIA ENTERPRISES

జాతీయ సేవలో నిమగ్నమైవున్న సంస్థ

రెండు నెలల్లో 308 రైలు ప్రమాదాలు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13 : 1962 సెప్టెంబరు ఆఖరు నెలలో 308 రైలు ప్రమాదాలు జరిగాయని, ఇవి గ్రాసు ఢీ కొనడం, పట్టాతప్పడం, రైల్వే క్రాసింగ్ వద్ద ప్రమాదాలు జరగడం మొదలైనవిగా వున్నాయని రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

దక్షిణభారతంలో అణు విద్యుత్కేంద్రం

న్యూఢిల్లీ, నవంబరు 12 : తృతీయ అణు విద్యుత్కేంద్రం దక్షిణ భారతదేశంలో ఎక్కడో ఒకచోట నెలకొల్పదలచినట్టు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు.

మొదటిది మహారాష్ట్రలోని తారాపూర్‌లోనూ రెండవది రాజస్థాన్‌లోని కోట సమీపంలో రాణా ప్రతాప్ సాగర్ ప్రాంతంలోనూ నెలకొల్పబడుతుందని వారు సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ వెల్లడి చేశారు.

కోట అణువిద్యుత్కేంద్రం పనిచేయటం ప్రారంభించటానికి 4, 5 ఏళ్ళు పడుతుందని వారు తెల్పారు. విదేశీ సహాయం ఆర్థిక సాంకేతిక సహాయాల విషయం చేలితే ఈ కార్యక్రమంలో ముందుకు పోలేమనివారు వివరించారు. కోటా కేంద్రం వుత్పత్తికి 200 మెగావాట్లుఅని వారు తెల్పారు.

భారత్‌ను సమర్థిస్తూ నెహ్రూకు టిటో లేఖ

నాసర్ ప్రతిపాదనలకు మద్దతు : చైనాతో తగాదా శాంతియుతంగా పరిష్కారంకావాలని ఆకాంక్ష

న్యూఢిల్లీ, నవంబరు 13: చైనా-భారత్ సంఘర్షణలో భారత వైఖరిని యుగోస్లావియా అధ్యక్షుడు, శ్రీ టిటో మెచ్చుకున్నట్టు వారు పంపిన లేఖలో వెల్లడయిందని తెలుస్తున్నది.

భారతకు అనుకూలంగా వున్న శ్రీ నాసర్ చేసిన 4 అంశాల ప్రతిపాదనను కూడా వారు మెచ్చుకున్నట్టు సూచింపబడింది.

శ్రీ టిటో లేఖను నిన్న యుగోస్లావియా రాయబారి శ్రీ నెహ్రూకు అందజేశారు.

'మీరు, మీ దేశ ప్రజలు శాంతిని కాంక్షిస్తారని శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షిస్తారని మాకు, యావత్ ప్రపంచానికి తెలుసు. ఈ సమస్యను గౌరవనీయంగా పరిష్కరించుకునే మార్గమేదో మీకు బాగా తెలుసునని నేను నమ్ముతున్నాం. తటస్థ రాజ్యాలలోని మన మిత్రులు కొందరు తీసుకుంటున్న చర్యలు ఈ సమస్యా పరిష్కారానికి తోడ్పడగలవని దృఢంగా విశ్వసిస్తున్నాం.' ఇదీ వారి లేఖలోని ఒక పేరా సారాంశం.

వారిలేఖ పూర్తి సారాంశం తెల్పటానికి నేడు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి నిరాకరించారు.

కంబోడియా యువరాజు కోరడమ్ సిహనోక్‌వద్ద నుండి కూడా జవాబు వచ్చిందని తెలుస్తున్నది.

లడక్ అగ్రస్థావరాలు

నెహ్రూపై ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 13: నవంబరు 13 నాటి నెహ్రూ లోక్‌సభలో పాల్గొంటున్న కాంగ్రెస్ సభ్యుల ప్రతినిధివర్గం లడక్‌లోని అగ్రస్థావరాలలో చైనీయులు యుద్ధానికి సర్వసిద్ధంగాలేని కారణంతో అనుకోకుండా దాడి చేశారనే మాట నిజంకాదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ఖండించారు.

లడక్ అగ్రస్థావరాల రక్షణ ఏర్పాటు గురించి నిజంగాయటానని రక్షణ మంత్రిత్వశాఖ ప్రత్యేక శ్రద్ధ వహించిందా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించగా పై భావం వెల్లడించారు. శ్రీ నెహ్రూ లడక్‌లో భారతసేన ఆ పరిస్థితుల్లో ఎంతవరకు సాధ్యమో అంతవరకు సిద్ధం చేసుకుని వున్నదని తెల్పారు.

ధరల అదుపుకు ప్రభుత్వం చర్యలు సత్ఫలితా లిచ్చాయి

నెహ్రూ ప్రకటన: ధరలు పెంచితే ప్రభుత్వం చర్య తీసుకుంటుందని పాటిల్

న్యూఢిల్లీ, నవంబరు 13 : ధరల అదుపుకు ప్రభుత్వం ఇంతవరకూ తీసుకున్న చర్యలవల్ల "మొత్తం మీద సత్ఫలితాలే" కలిగాయని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జీవనవ్యయ సూచిని ఎప్పటికప్పుడు మీరు పరిశీలిస్తున్నారా? అని శ్రీ ధూళేశ్ అడుగగా, ప్రణాళికాసంఘం తదితర సంస్థలు ఈ విషయాలను నిరంతరం పరిశీలిస్తున్నాయని శ్రీ నెహ్రూ తెల్పారు.

ధాన్యం వర్తకులకు పాటిల్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 13: దేశానికి విపత్తు ఆసాధారణపరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, తిండిగింజల ధరలు అదుపులో ఉంచేందుకు "స్వయంగా కొన్ని నిబంధనలు" రూపొందించుకో వలసిందని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు వర్తకులకు విజ్ఞప్తి చేశారు.

ధరవరల పరిస్థితిపై చర్య తీసుకొనడానికి భారతి రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వానికి విస్తృతమైన అధికారాలు కలవని, అంతేకాక విధించనందుకంటే వర్తకుల సహకారాన్ని పొందటమే తమ అభిమతమని శ్రీ పాటిల్ తెల్పారు. అయితే, ఏ రాష్ట్రంలో అయినా పరిస్థితులకు ఇబ్బంది కలిగితే ప్రభుత్వం జోక్యం కల్పించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

అఖిలభారత ధాన్యం వర్తకసంఘాల సమాఖ్య ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ ఆహారమంత్రి ఈ సంగతి స్పష్టం చేశారు.

సమావేశానికి దేశం నలుమూలల నుంచి 32 మంది సభ్యులు హాజరయ్యారు.

పప్పులు అమ్మే ధాన్యంమీద బస్తాకు ఒకటినుంచి మూడు నయాపైసలు చొప్పున వసూలుచేసి, ఆ మొత్తాన్ని రక్షణనిధికి సమర్పించాలని సమావేశం నిశ్చయించింది.

ఈ నిర్ణయం ఒక సంవత్సరంవరకూ అమలు జరుగుతుందనీ, దీనివల్ల సుమారు 50 లక్షలు వసూలు కావచ్చునని సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎం. హెచ్. హుసామ్‌ప్రేమ్‌జీ తెల్పారు.

సమాఖ్య ఇంతకుముందుకే బాదాపురు 90 లక్షలు సేకరించింది.

శ్రీ ఎస్. పి. జైన్ విజ్ఞప్తి

కాన్పూర్, నవంబరు 13: ధరవరలను నిలకడగా ఉంచి, చైనాతో జరుగుతున్న యుద్ధంలో ప్రభుత్వానికి తోడు కండి. ధరల విషయంలో అధికారిత్వ ముగింపు ధర కిలోగ్రాము రు 214.85 న. పై. ఉండగా 'సుఘుషరీ' కంట్రాక్టుపై కిలోకు ధర రు 216.25 న. పై. ఉదహరించబడింది.

బొంబాయిలో ప్రస్తుతం 'సుఘుషరీ' బంగారపు డెలివరీలో అమలు జరుగవలసిన కంట్రాక్టులన్నీ, ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం పేటి ముగింపు ధరకు రు 106.75 ఖండింపు చేయబడతాయి.

బొంబాయి వెండిబంగారపు వ్యాపారస్తుల సంఘం కేంద్ర సమావేశం అవుతుందని భావిస్తున్నారు.

బంగారం వాయిదా వ్యాపారంపై నిషేధం

అవాంఛనీయమైన సట్టా వ్యాపారానికి అవకాశం లేకుండా ప్రభుత్వం చర్య

13 ముగింపు ధరకు కంట్రాక్టులన్నీ ఖండింపు: బొంబాయి మార్కెట్‌లో పెద్ద మార్పులేదు

న్యూఢిల్లీ, నవంబరు 13:

బంగారపు వాయిదా వ్యాపారాన్ని దేశవ్యాప్తంగా నిషేధిస్తూ భారత ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది. ఈ ఉత్తరువు తక్షణం అమల్లోకి వస్తుంది.

బంగారాన్ని కొనటంగా అమ్మటం గాని చేయబడని తిమిరద్దుతున్న బంగారాన్ని 15 సంవత్సరాల బంగారపు బాండ్లకు సమకూర్చవలసిందని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ప్రజలకు యిచ్చిన విజ్ఞప్తి చేసిన తరువాత బంగారపు వాయిదా వ్యాపారాన్ని యింకా అనుమతించటంలో అర్థంలేదని ప్రభుత్వం భావించినందువల్ల యీచర్య తీసుకోవటం జరిగింది. బంగారపు వాయిదా వ్యాపారం యింకా ఏమాత్రం కొనసాగినా అవాంఛనీయమైన సట్టా వ్యాపారానికి అవకాశం ఏర్పడి బంగారపు ధరలు పెగుతాయనీ, అప్పుడు బంగారపుబాండ్ అమ్మకాలకు అంతరాయం కలుగుతుందనీ ప్రభుత్వం అభిప్రాయపడ్డది.

ఇంకా అమల్లోవున్న కంట్రాక్టులన్నిటినీ 1962 నవంబరు 13 మంగళవారంనాడు వ్యాపారం ముగిసే సమయానికి ఉన్న చెట్లప్రకారం ఖండింపు చేయవలసి ఉంటుంది.

బంగారపు వాయిదా వ్యాపారాన్ని నిషేధిస్తూ, కంట్రాక్టుల ఖండింపుకు సంబంధించిన ప్రకటనలను ప్రభుత్వం నేడిక్కడ జారీ చేసింది.

విశాల బొంబాయి హద్దులో వాయిదా వ్యాపారాన్ని అనుమతిస్తూ 16 వ సెక్షన్ క్రింద యిచ్చినఅమలుకు ఉన్న ప్రకటనను ప్రభుత్వం రద్దు చేసింది.

బొంబాయి బంగారపు ధరల్లో పెద్దమార్పులేదు

బొంబాయి, నవంబరు 13. బంగారపు వాయిదా వ్యాపారాన్ని నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించినందువల్ల బొంబాయిలో అప్పటికప్పుడు బంగారపు ధరల్లో స్వల్ప మార్పు మాత్రం కనిపించింది.

నేడు ముగింపు ధర రు 106.50 న. పై. ఉండగా యీ ప్రకటన జరిగిన తరువాతి రెడీ బంగారం రు 107 పలికింది.

తూర్పు ఐరోపానుంచి చైనా రాయబారుల ఉపసంహరణ

రష్యాతో తెగతెంపులు నాది!

న్యూయార్కు, నవంబరు 13: పశ్చిమ ఐరోపా రాజ్యాలలోని చైనా రాయబారులు పెకింగ్‌కు తిరిగి రప్పింపబడుతున్నారని జాతీయ బ్రాడ్‌కాస్టింగు సంస్థ నివేదించింది. రష్యా, చైనా దేశాలమధ్య దౌత్య సంబంధాలు పెగ్రతెంపులు కావటానికి బహుశా ఇది నాంది కావచ్చును.

హార్బిన్, షాంఘాయిలోని తన కాన్సులేటులను మూసివేసి ఆ పని పెకింగ్‌లోని రష్యా దౌత్యప్రతినిధి వర్గానికి బదిలీ చేయాలని రష్యా నిశ్చయించుకున్నదని గత సెప్టెంబర్‌లో పెకింగ్‌లో వార్తలు వెలువడ్డాయి.

చైనాలో రష్యా సాంకేతికులు, నిపుణులు త్రిప్పిపోతూవుండటం, చైనావారి పెక్కుమంది శ్వేతరష్యన్లు వెళ్ళిపోవటం రష్యా ఈ నిర్ణయం తీసుకోవటానికి ముఖ్య కారణాలని పెకింగ్‌లోని దౌత్య పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్

379, నేతాజీ రోడ్, పి. టి. బాక్సు నెం 1616, మద్రాసు-1.

మెసర్స్ జెక్నో ఎక్స్‌పోర్ట్, ప్రజా, చెకోస్లోవేకియా వారి కొయ్య పని యంత్రములకు దక్షిణ ఇండియా ఏజెంట్లు.

స్టాకులనుండి లభించును.

డబుల్ డ్రం శాండర్,

సర్ఫేస్ ప్లేనర్ &

జాయింటర్,

సర్క్యులర్ సా,

రేడియల్ ఆర్మ్ సా,

డబుల్ డిస్క్

సాండర్,

యూనివర్సల్

మెషిన్లు,

పోర్టబుల్

మెషిన్లు,

తిక్‌నెస్ ప్లేనర్,

బెల్టు శాండర్,

డవ్ టైలింగ్

మెషిన్లు,

పెట్రోల్

చైన్ సా.

టైపు EH-250
పోర్టబుల్ ఎలక్ట్రిక్ ప్లేనర్



టైపు KRU
యూనివర్సల్ రేడియల్ ఆర్మ్ సా



టైపు EV-50
కార్బెంబర్స్ ఎంక్రిక్ డ్రిల్



టైపు L.U-25
పోర్టబుల్ ఎంక్ట్రిక్ సర్క్యులర్ సా

బ్రాంచీలు : సికిందరాబాదు - విజయవాడ - రాజమండ్రి - చిత్తూరు.
రెసిడెంట్ సేల్స్ ప్రతినిధి : 23, బెర్మయ్య రోడ్, బెంగుళూరు-5.

ది గ్వాలియర్ రెయాన్ సిల్క్ మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కం॥ లి॥

(ప్రధానమైన నూలుకాళ)

బిర్లాగ్రామ్—నాగ్‌డా (పశ్చిమరైల్వే).—(ఎం. పి.)

తయారుచేయు నూలు రకములు

"గ్రేసిమ్ బ్రాండ్" విస్కోస్ ప్రధానమైన నూలు

1.2; 1.5; 2; 3 సెంబర్లనుండి 4 సెంబరువరకు; నూలుపాడువు 1¼" నుండి 4" వరకు సరఫరాచేయగలరు.
తెల్లగా చలువ చేసినవి, చలువ చేయని ముతకవి, క్రింప్‌డ్ స్టేపుల్ ఫైబర్
1.2 నుండి 3 సెంబరు వరకు స్పన్‌డైడ్ (కలర్) స్టేపుల్ ఫైబర్
మీ అవసరములకు మా ఏజెంట్లను సంప్రదించండి.

దక్షిణ ఇండియాకు అమ్మకపు ఏజెంట్లు :

(మద్రాసు, మైసూరు, ఆంధ్రా, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రములతో సహా)

పురుషోత్తమ్ రామ్‌జీ & కంపెనీ

85-ఎ. తూర్పు చెలి వీధి
మధురై - 1.
తంతి: 'LOYALTY' ఫోన్: 2580

11/49, తూర్పు సంబంధం రోడ్,
కోయంబత్తూరు-2
తంతి : 'HONESTY' ఫోన్ : 3468

మెట్రిక్ కొలతలలో మాత్రమే క్రయ విక్రయాలు జరపండి

1962 అక్టోబరు 1వ తేదీ నుండి దేశమంతటా మెట్రిక్ కొలతలను విధిగా ప్రవేశ పెట్టడముతో క్రయ, విక్రయాలు ఇప్పుడు మీటర్ల లెక్కనే జరుగుతాయి.

మనము నిత్యమూ వాడుకొనే కొన్ని దుస్తుల నిర్ణీతమైన కొలతలు ఈ క్రింద నీయబడినవి. కొత్త యూనిట్లలో పరిచయం లేక్కువైన కొలతీ, గజాల లెక్కలో ఆలోచించడం క్రమంగా మానివేయగలుగుతారు.

చొక్కా	2 మీటర్ల 75 సెంటిమీటర్లు (లేక 2.75 మీటర్లు)-3 గజాలకు బదులుగా
కోటు	2.75 మీటర్లు — ఒక్కొక్కదానికి 3 గజాలకు బదులుగా
పంట్లాము	2.75 మీటర్లు — ఒక్కొక్కదానికి 3 గజాలకు బదులుగా
రవిక	0.90 మీటరు - 1 గజానికి బదులుగా

6 గజాల చీర 5½ మీటర్ల పొడవు వుంటుంది.

1 మీటరు = 1 గజముపైన 3¾ అంగుళాలు

1 గజం బట్ట ధర రూ. 1.00 న.పై అయితే అదేరకం 1 మీటరు బట్ట ధర రూ. 1.09 న.పై అవుతుంది.

మెట్రిక్ పద్ధతి అనగా

సౌలభ్యము, మరియు సారూప్యము

భారత ప్రభుత్వముచే జారీ చేయబడినది

DA 62/432



రవాణా మార్గాలలో అడ్డంకులు తొలగించాలి

"రవాణా మార్గాల అభివృద్ధికి విశేషమైన అవకాశం వుంది. రోడ్డు రవాణా మార్గాలు ఎంత వృద్ధిగాంచినా రైలు రవాణా మార్గాలకు నష్టం వుండదు"

—శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ

దక్షిణ భారతంలో రోడ్డు మార్గాలలో సరుకుల రవాణాను ప్రారంభించి, సర్వతోముఖంగాను, సమగ్రంగాను సదరన్ రోడ్‌వేస్ అభివృద్ధిని సాధించింది. సరుకుల రవాణాలో చిరకాలానుభవము, బలమైన సాధన సంపత్తి మాత్రమేగాక రవాణా సర్వీసులో ఒక సంప్రదాయాన్ని కూడా సదరన్ రోడ్‌వేస్ నెలకొల్పింది.

- ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
- స్టేషన్ నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు.
- ప్రతి లారీకి టాక్రోగ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ తప్పులు లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అది నడప బడుతుంది
- నిర్ణీతమైన వేళలకు అచ్చిరంగా లారీలు నడపబడగలవు
- 348 స్టేషన్‌లలో గట్టి కన్నులుగల గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసే వరకు భద్రంగా వుంచడానికి సాధ్యమౌతుంది
- ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి

మీ పార్సిల్‌ను పనిపాటను తీరాదాని చెప్పినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

TVS

రోడ్డుపై మీ సరుకును రవాణా చేయండి

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

(టివిఎస్ సంస్థ)

మధురై.

FDS/58/14 TS

గంటల పంచాంగం

(శ్రీ శుభకృత్తు సం॥ కార్తీక బహుళ పంచమి)
1962 సం॥ నవంబరు 15 గురువారం
గు॥ చవితి సా. 5-58; ఆర్ద్రా రా. 10 43; వర్జ్యం ఉ 7-31 ల 9-5 కు.
బు॥ పంచమి నవంబరు 16 శుక్రవారం
శు॥ పంచమి సా. 5-24; పునర్వసు రా. 10-58; వర్జ్యం ప. 10-51 ల 12-28 కు.

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
వొరులకు నవి పేయవిరుకి.
వసాయజము పరమధర్మవథములు శెల్లన్.
(మహాభారతము)
శ్రీ శుభకృత్తు సం॥ కార్తీక బహు చవితి
గురువారం

ఆశ్రద్ధే కారణం

మొన్న కార్తీక పూర్ణిమ సందర్భంలో పవిత్ర గంగానదీ జలాలలో స్నానంచేయడానికి బయలుదేరిన సరాన్ (ఉత్తర బీహార్) ప్రాంతం యాత్రికులు దాదాపు 25 మంది కి పైగా దారుణమైన పరిస్థితులలో మృతి చెందారు. రైలు టాపుమీద కూర్చుని ప్రయాణం చేస్తూ మంటి-బకుళ స్టేషనులమధ్య ఒక పంటెన దూలాలకు కొట్టుకున్న స్థితిలోనూ వీరు దుర్మరణానికి గురిఅయినారు.

ఇలాంటి ప్రమాదం ఇదే పరిస్థితులలో సంభవించడము [illegible] అధికారులకు కొత్తకాదు. [illegible] సంవత్సరాలనాడు [illegible] ప్రయాణికులతో [illegible] మధుర స్టేషను వద్ద [illegible] కర్రిలకు కొట్టుకొని 25 మంది మరణించారు. అయినా ఈ కార్తీక పూర్ణిమకు తిరిగి అలాంటి ప్రమాదమే సంభవించిందంటే, అందుకు బాధ్యత రైల్వే అధికారులదే కాగలదు.

అది పర్వదినమని, యాత్రికుల రద్దీ హెచ్చుగా వుంటుందని రైల్వే అధికారులకు తెలుసు. కనుక అదనపు ప్రయాణ సౌకర్యాలు కలిగించవలసిన బాధ్యత వారిమీద వుంది. అంతేకాదు; జనం రద్దీగా వున్నప్పుడు రైలు టాపుమీద ఎక్కడాన్ని, రైలుపెట్టె తలుపులవద్ద వుండే మెట్లమీద ఎక్కి గుంపుగా నిలబడడాన్ని నిరోధించవలసింది. రైలుప్రయాణం చేసేమార్గంలో ఏలాంటి వంతెనలు కలవో, వాటివల్ల వారికి రాగల ప్రమాదం ఎటువంటిదో తెలిసివున్న రైల్వే అధికారులు ఇలాంటి ప్రయత్నాలు ఎందుకు చేయరో దురూహ్యం. ఒకవేళ అమాయకత్వంవల్ల, పండుగకు సంబంధించిన ఆనందోత్సాహాలవల్ల, రైల్వే అధికారుల సలహాలను యాత్రికులు పాటించని సందర్భంలో రైలును నడపడమైనా నిలిపివేయాలి కాని, వారి పాపాన వారు పోతారనే మనస్తత్వంతో వ్యవహరించడం అధికార ధర్మం కాదు; చిత్తశుద్ధితో జరిపే విధ్యుక్తధర్మ నిర్వహణ కూడా కాదు. అందులోను రెండు సంవత్సరాల క్రితం సంభవించిన ప్రమాదపు అనుభవం వుండగా ఇప్పుడిలా 25 మంది పైగా యాత్రికులు రైలు టాపుమీద ప్రయాణం చేయడానికి స్థానిక రైల్వే అధికారులు ఎలా అంగీకరించారో అర్థం కావడం లేదు. ఈ ప్రమాదాన్ని గురించి [illegible] అధికారుల్లో ఈ అవగాహనను కూడా చేర్చాలి. ఇందుకు సంబంధించిన గట్టి ఆదేశాలు అన్ని రైల్వే స్టేషనుల అధికారులకు అందజేయాలి.

ఇలా అని బాధ్యతయావత్తూ అధికారులకే వదలి పెట్టడం మంచిదికాదు. రైళ్లలో, బస్సులలో, మోటారు కార్లలో ప్రయాణాలు సాగించే సందర్భాలలో ప్రజలకు కొంత క్రమశిక్షణ అవసరం. సమూహంగా కూడినప్పుడు తొక్కిడి, అందరూ ఒకేసారి ప్రయాణం చేసేతీరాలనే పట్టుదల వంటివి ప్రమాదాలకు దారితీయగలవని గమనించాలి. ఈ సందర్భంలోనే సేవాసమాజాలు, బాలభటులు, యువజన మండలులు వంటివి ముందుకు వచ్చి ప్రజలకు సహాయపడాలి; ఇలా ప్రజాసంఘాలు, రైల్వే అధికారవర్గాల సమన్వయంతో పరస్పర సహకారంతో ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకొని వ్యవహరిస్తే, కనీసం పర్వదినాలలో సంభవించే దారుణమైన రైలు, పడవ, మోటారు ప్రమాదాలను చాలవరకు నివారించవచ్చు. ఇప్పటి అనుభవాలను బట్టి ఇకనైనా ఈ సందర్భాలలో శ్రద్ధ చూపడం అవసరం.

వీరసన్మానం

ప్రధాన మంత్రి జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి, చైనా దండయాత్రా నిరోధంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు ఆయుష్కరులను నిల్వరించడంలో అమేయ పరాక్రమాతిశయాన్ని ప్రదర్శించినవారికి పతకబహుమతులను ప్రకటించడం ఎంతో సముచితంగా వున్నది. చైనా [illegible] క్రమణదారులతో సాగి [illegible] యుద్ధ [illegible] ప్రదానాలను [illegible] టించడంవల్ల - ప్రకటిస్తూ వుండవలసిన అవసరాన్ని భారతప్రభుత్వం గుర్తించిందనడానికి రాష్ట్రపతి ఈ ప్రకటన ప్రథమఉదాహరణం-సైన్యంలో దేశం తమ సేవను గుర్తించడమేగాక తమను గౌరవిస్తున్నదన్న అభిప్రాయాన్ని కూడా కల్గిస్తుంది. అంతేగాక వారిలో నైతికమైన బార్డ్యం, ధైర్యసాహసాలు, ఆత్మవిశ్వాసం త్యాగనిరతి, శత్రువును నిర్మూలించాలనే పవిత్రదీక్షా అధికం అవుతాయి. అందువల్ల యుద్ధంలో పరాక్రమం ప్రదర్శించిన అందరికీ ఇట్టి బహూకృతులను వెంటవెంటనే ఇస్తుండడమే గాక, అట్టివారి హోదాలను పెంచడంకూడా ఈ సందర్భంలో అవసరమని తోస్తున్నది. ఇప్పుడు రాష్ట్రపతి ప్రకటన ఈవిధమైన ఏర్పాటుకు నాంది వంటిదనే భావిద్దాము.

విద్యార్థులకు నైతిక ఆధ్యాత్మిక బోధన

శ్రీ ప్రకాశ్ సంఘసిఫార్సుకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 12: విద్యార్థులకు నైతిక, అధ్యాత్మిక విలువలబోధన జరగాలన్న శ్రీ ప్రకాశ్ సంఘం సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించిందని దీనిని అమలు చేయవలసింది గా విశ్వవిద్యాలయాలను, రాష్ట్రప్రభుత్వాలను కోరామని విద్యామంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలి నేడు రాజ్యసభలో శ్రీ రాంసహాయ్‌కు తెలియజేశారు. ప్రముఖ విద్యావేత్తలతో శ్రీ శ్రీప్రకాశ అధ్యక్షులుగా ఒక స్థాయీ సంఘం కూడా ఏర్పడిందని, ఇది వివరాలను రూపొందిస్తుందని చెప్పారు.

పిప్లా, మూల్దా, నవంబరు 11:— మూల్దా జిల్లా పశ్చిమ సరిహద్దులోని పిప్లా గ్రామం భూదానోద్యమ నాయకుడు, ఆచార్య వినోబా భావేకు గ్రామదానంగా యివ్వబడింది.

1½ చ. మై. జైశాల్మంకల ఈ గ్రామంలో సుమారు 15,00 మంది నివసిస్తున్నారు.

విజయం సిద్ధించేవరకు చెమటోడ్చాలి

దేశానికి దేశీయా. గమంత్రి సందేశం: రాజ్యసభలో చర్చకు సమాధానం

పారరక్షణకు, సైన్యానికి సరఫరాలకు తీసుకుంటున్న చర్యల వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13:

"అంతిమ విజయం సాధించేవరకూ చెమటోడ్చి కష్టించటమే కర్తవ్యం—ఇదే భారతప్రభుత్వం తరఫున, ప్రధానమంత్రి నెహ్రూ పక్షాన దేశీయాంగమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి నేడు దేశానికి ఇచ్చిన సందేశం.

చైనా దండయాత్ర, దేశాన్నెదుర్కొన్న అవాంతర పరిస్థితి గురించి రాజ్యసభలో వాడి వేడి చర్చలు జరిగిన నేపథ్యంలో శ్రీ శాస్త్రి నేడు సమాధానం ఇచ్చారు. పిమ్మట సభవారు 'ఎంతకాలమైనాసరే ఎంత కష్టపడి అయినాసరే పోరాటం సాగించి పవిత్ర భారతభూమినుంచి చైనా దురాక్రమణదారును తరిమివేయటానికి' దేశపు దృఢసంకల్పాన్ని ప్రకటించే తీర్మానాన్ని హర్షధ్వనులతో ఆమోదించారు.

'లక్ష్యం సాధించేవరకూ విరామం, విశ్రాంతిలేకుండా కృషిచేయటమే మన సంకల్పం, మన శపథం' అని శ్రీ శాస్త్రి ఉద్ఘోషించారు.

హిమాలయ పరిహద్దు పొడవునా చైనా విస్తారంగా సేనను సమీకరించిందని దేశాన్ని హెచ్చరిస్తూ శ్రీ శాస్త్రి ఇట్లా అన్నారు: గెరిల్లా పోటములు రెండింటికీ మనం తయారుగా వుండాలి. అనుకూలమైంది, విమానాలు బరిగితే అధైర్యపడరాదు. ఏమైనాసరే ఎదుర్కొని శత్రువును తరిమి కొట్టగల శక్తి, దృఢ సంకల్పం మనకు వున్నాయి.

దేశంలో అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు రాష్ట్రపతి చేసిన ప్రఖ్యాపనాన్ని కూడా సభవారు ఆమోదించారు.

ప్రతికూలపక్షస్థులు కొందరు దేశనాయకత్వంలో మార్పు రావాలని ధ్వనిస్తూ ప్రసంగించినందుకు శ్రీ శాస్త్రి తీవ్ర నిరసన వెల్లడించారు. 'నెహ్రూజీ స్థానాన్ని మించిన నాయకుడు మనకు వున్నాడా? ఆయన శక్తి [illegible] త్యంకోసం పోరాడారు. దేశ [illegible] పతిష్ఠకోసంకూడా పోరాడు [illegible] ఏ పరిస్థితులలోనూ కూడా [illegible] న మైన రాయబారాలు [illegible] పోరాటం ఆయన రక్తంలోవుంది. లొంగుబాటు ఆయన తత్వంలోనే లేదు. ఈ మధ్య జరిగిన ఒక సంఘటన చెబుతాను. చౌ నాయకుడు మందంజతో నిరుత్సాహపడిన ఒక ప్రముఖవ్యక్తి శ్రీ నెహ్రూను కలుసుకొని పంచశీలపై, సంప్రతింపుల గురించి సూచనలు చేశారు. శ్రీ నెహ్రూ మండిపడ్డారు. లొంగిపోవటాన్ని ధ్వనించే ఒక్కమాటను వినటానికి కూడా ఆయన సమ్మతించరు. కాబట్టి ఇప్పుడు నాయకత్వం గురించి ఎటువంటి అపోహనూ కలిగించవద్దని అన్ని పార్టీలకు నా విజ్ఞప్తి. దేశం యావత్తూ శ్రీ నెహ్రూకు బాసటై నిల్చింది" అని శ్రీ శాస్త్రి అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సాహసచర్య

చైనా దురాక్రమణను ఖండిస్తూ కమ్యూనిస్టుపార్టీ ఇటీవల చేసిన తీర్మానం ధైర్యసాహసాలతో కూడినట్టిదని శ్రీ శాస్త్రి అన్నారు. ఒక కమ్యూనిస్టుపార్టీ మరొక కమ్యూనిస్టు ప్రభుత్వచర్యను ఈ విధంగా ఖండించటం చరిత్రలో అపూర్వం. కమ్యూనిస్టులలో మితవాదులన బడేవారు ఇటువంటి నిర్ణయం చేయటం నిజంగా ప్రశంసార్హం. ఎప్పుడూ పార్టీలో తీవ్రవర్గస్థుడుగానే వుండే శ్రీ భూపేష్‌గుప్తాకూడా మొట్టమొదటి పారిగా ఈ విషయంలో "మితవాది" కావటం చాలా సంతోషం. ఆయనకు విశేషోదయం అయినందుకు నేను అవనిస్తున్నాను. అయితే కమ్యూనిస్టులు దౌర్బల్యపడకుండా, పరదేశభక్తి నీ విచరించాలి. పార్టీ ఇటువంటి తీర్మానం చేసినా అంగులోని కొందరు వ్యక్తులూ, "విశాలాంధ్ర"వంటి పత్రికలూ అనుపరస్తున్న విధానం అతీర్మానానుగుణంగా లేకుండటంలేదు. శ్రీ జ్యోతిబాసు (బెంగాల్) వంటి ప్రముఖ కమ్యూనిస్టు చైనా భారతదేశాలను రెండింటినీ సమానస్థాయిలో పెట్టి మాట్లాడుతున్నారు. భారతభూమి ఫలానాఅని చైనావారు నిరేశించేదానియొక్క సమగ్రతను కాపాడటమే మన కర్తవ్యమని ఆయన అనుకొంటున్నారో, మరొకటో స్పష్టం కావటంలేదు. దక్షిణాదినకూడా ఒక ప్రముఖ కమ్యూనిస్టు చైనావారినుంచి వెయిండని ప్రధాని అన్నందువల్ల చైనా మనదేశాన్ని ముట్టడించిందని అన్నారు. పెకింగ్‌హాస్ రేఖ అనేది ఊహాత్మకమైనదేనని, దీనిని నిర్వచించబడలేదనికూడా ప్రచారం సాగింది. పరిస్థితి ఇట్లా వుంటే కమ్యూనిస్టులు చైనా వ్యతిరేక బహిరంగసభలు ఎట్లా జరుగుతాయి. జాతీయ రక్షణనిధికి విరాళాలు ఎట్లా వస్తాయి? ఒక రాష్ట్రమాత్రం చైనాను అనిర్వచ్ఛందంగా ఖండించి, ప్రభుత్వానికి పూర్తి మద్దతును హామీ ఇచ్చింది. కమ్యూనిస్టులంతా ఆ మార్గం అనుసరించాలి అని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇదే సందర్భంలో శ్రీ శాస్త్రి పత్రికల విమర్శలగురించి ప్రస్తావించి, ఇది విమర్శలకూ, ఖండనలకూ సమయం కాదన్నారు. యుద్ధ కృషికి భంగం కలిగించేమీ చెప్పకుండా, చేయకుండా జాగ్రత్త వహించాలనీ, పత్రికలు గానీ, వ్యక్తులుగానీ ఈ సలహాను పాటించకపోయే టట్లయితే తగినచర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం అధికారులు పొందగలదనీ హెచ్చరించారు.

పిమ్మట శ్రీ శాస్త్రి, సైన్యానికి అదనపు బలగాన్ని ఆధునిక ఆయుధాలు [illegible] గా సమకూర్చటంలో [illegible] యిస్తున్నట్టు పెట్టుకొని వ్యక్తపరిస్తాంది సభవారికి హామీ ఇచ్చారు. ఎటువంటి మరణాలూ పెట్ట కుండా మనకు సైనిక సహాయం చేస్తున్న దేశాలకు ఆయన కృతజ్ఞత నెల్లడించారు. అమెరికా బ్రిటన్ కెనడా, ఆస్ట్రేలియా కూడా సహాయం చేస్తున్నాయన్నారు.

ప్రభుత్వ రంగంలోనూ, ప్రయివేటు రంగంలోనూ పరిశ్రమల, ఆర్థిక సౌకర్యాల ఉత్పత్తి కార్యకలాపాలను సైన్యం అవసరాలను తీర్చే విధంగా సమన్వయిస్తున్నామనీ, ఉత్పత్తి, సరఫరాల సందర్భంలో సుసంఘటితమైన నిర్దిష్ట పథకం ఒకటి ఆచరణలో పెట్టబడుతున్నదనీ ఆయన అన్నారు.

పరిహస్తు ప్రాంతాలలో ప్రజలకు తుపాకులు కొల్పటంలో తర్ఫీదు ఇప్పించటానికి ముఖ్యమంత్రులు ఇదివరకే సమ్మతించారనీ, కేంద్రంలో పారరక్షణ డైరెక్టరు జనరల్‌ను నియమిస్తున్నారనీ, ప్రత్యేక పోలీసు, పారరక్షణ దళాలను బాగా వృద్ధిచేస్తున్నారనీ కూడా శ్రీ శాస్త్రి అన్నారు.

సమాచార రేడియో శాఖలు మరింత సమర్థంగా పనిచేసేటంగుకు ఏర్పాట్లు జరుగుతున్నవన్నారు.

సభవారు ఆమోదించిన తీర్మానంలో సరిహద్దుల సంరక్షణకై పోరాడుతున్న సిపాయిలకు జోహార్లు సమర్పించబడినాయి. తీర్మానంలో సహాయం చేసినందుకు మిత్రరాజ్యాలకు కృతజ్ఞత తెల్పబడింది.

జాతీయ రక్షణనిధికి ఆంధ్రపత్రిక విరాళం

మద్రాసు, నవంబరు 14: నిన్న సెక్రటేరియట్ భవనంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు, ఆంధ్రపత్రిక డైరెక్టర్ శ్రీ శివలెంక రాధాకృష్ణ జాతీయ రక్షణనిధికిగాను ఆంధ్రపత్రిక తరఫున రూ 5 వేల రూపాయలకు ఒక చెక్కును, ఆంధ్రపత్రిక సిబ్బందిఇచ్చిన విరాళాల మొత్తం రు 769.76 నయా పైసలకు మరొక చెక్కును సమర్పించారు.

అమృతాంజనం విరాళం రు 20 వేలు

అమృతాంజనం లిమిటెడ్ తరఫున రక్షణ నిధికి విరాళంగా 20 వేల రూపాయలకు ఒక చెక్కును, అమృతాంజనం సిబ్బంది ఇచ్చిన రు 200 ల విరాళానికి విడిగా ఇంకొక చెక్కును కూడా శ్రీ రాధాకృష్ణ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు అందజేశారు.

పౌరవిమానయాన చోదకులకు పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 13: నిరుద్యోగులై వున్న పౌరవిమానాల చోదకులను అవసరమైనప్పుడు రక్షణశాఖలో పని చేసేందుకు పిలవగలమని, ఇందుకు సంబంధించిన వివరాలు సిద్ధంగా వున్నవని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో పౌరవిమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ ముహియుద్దీన్ తెలియజేశారు.

మిగులు వున్న పౌరవిమాన, వైకాంట్ విమానాలు వైమానిక దళానికి పనికిరావని దీని పరిశోధనల తిరస్కృతి ఇల్లడియివట్టు రవాణా, రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

చిన్న పౌరవిమానయాన సంస్థలలో డకోటాలకులబదులు హెలికాప్టరులు వినియోగించటానికి ఉత్తరువులు చేశామని, డకోటాలను వైమానిక దళం వినియోగించవచ్చునని చెప్పారు.

చైనా దండయాత్ర —కొన్ని కారణాలు

[శ్రీ జి. ఎఫ్. హడ్సన్]

ఒక దశాబ్దంలో రెండవ తడవగా సమ్యూనిస్టు చైనా ఇప్పుడు యుద్ధం చేస్తోంది. భారతీయ సైనిక దళాలు మెక్‌మాహాన్ రేఖకు ఉత్తరంగా దాడి జరుపుతున్నాయని చైనీయులు పేర్కొంటున్నప్పటికీ, తమకు చెందుతుం దనుకుంటున్న భూభాగాన్ని వశపరచుకునేందుకు వారు ఈ యుద్ధాన్ని బట్టి పూర్వకంగా పెట్టుకున్నారని స్పష్టమైంది. లడక్‌లో భారతదేశం ఏమదలచుకున్న సుదేశాం భూభాగాన్ని చైనీయులు ఆక్రమించుకుని సింకియాంగ్—టిబెట్ రోడ్డు నిర్మించుకున్నా, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో మెక్‌మాహాన్ రేఖ వరకూ గల భూభాగం భారత దేశం పరిపాలనలోనే ఉన్నది. ఆ రేఖను అతిక్రమించమనిన అవసరం కూడా భారత దేశానికి లేదు. చైనీయులు ముందుకువెళ్లి ఖాళ్లా పర్వత ప్రాంతంలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్న తరువాతనే "భారత భూభాగం నుంచి దురాక్రమణదారులను గెంటివేయవలెం" దని భారత ప్రభుత్వం తన సైనిక దళాకు ఉత్తర్వులు జారీచేసింది. ఆ తరువాత జరిగిన పోరాటంలో భారతీయ సైనిక దళాలను వెనుకకు వెట్టివేయడానికి చైనీయులు ప్రయోగించిన సైనికశక్తినిబట్టి, ఇది కేవలం పరిహద్దు సంఘర్షణ కాదనీ, మెక్‌మాహాన్ రేఖకు దక్షిణంగా సుమారు 50 వేల చదరపుమైళ్ల భూభాగం తనకు చెందాలన్న వాదాన్ని అమలుజరుపుకోవడానికి వారు దీర్ఘకాలం ఆలోచించి పెద్ద పెట్టున చేపట్టిన సైనిక సన్నాహమేనని తేలిపోయింది.

అసలు ఈ విభాగంలో దాడి చేయదలిచిన అగత్యం చైనాకు లేదు. ఇంతవరకూ శిక్షణ చెరుకూగా ఒకటి రెండు సంఘటనలు సంభవించినా, ప్రధానమైన సంఘర్షణ దౌర్జన్యత్వ మాత్రమే సాగుతూ వచ్చింది. ఆ భూభాగము తమకు చెందాలంటూ చైనీయులు చేస్తున్న వాదానికి చరిత్రకంగా గాని, శాసన రీత్యా గాని ఉన్న ఆధారాలు ఎట్టివైనా—ఆ వాదం పటిష్ఠమైనదికాదు—నిజానికి వారు బరిపిన దండయాత్ర మాత్రం శ్రీ కృష్ణమీనన్ అన్నట్లు "బట్టబయలుగా పెద్దపెట్టున సాగిన దురాక్రమణ." అంతేకాక అయనే (శ్రీ కృష్ణమీనన్) ఉటంకిస్తూ అధిపర్యాలోచనలు సంబంధి ఒప్పందం లనంతరం భారత—చైనా సంబంధాలు ఎంత వరకూ వచ్చాయో దీనివల్ల స్పష్టమవుతోంది.

చైనీయులు తమని ఎందుకు చేసినట్లు? కేవలం ఆటనికి వారువారు వివరించే పద్ధతి ప్రాంతవ్యవహారం, ఇందులాం కమ్యూనిస్టు చైనా శత్రుత్రి సంపాదించటానికి తాపత్రయపడ్డ తేడుతోనూ, ప్రభుత్వంతోనూ శత్రుత్వము లేచుకొనటం, భారత కమ్యూనిస్టు పార్టీని దూరం చేసుకొనటం ఉచితమేనా? చైనా కమ్యూనిస్టుల దుష్ప్రభుతో కొరియా యుద్ధం ఫలితాలను పరిశీలించిన ఇందులో కనిపించే వైరుధ్యం కొంతవరకూ బోధపడుతుంది. ఆ యుద్ధంలో చైనా ఎంతగా పెనుగులాడినప్పటికీ చివరకు విజయం లభించలేదు. చైనీయుల జోక్యంవల్ల ఉత్తర కొరియా లాను మొదట జరిపిన దురాక్రమణ పలితాలనులనుభవించకుండా తప్పించుకుపోటమే కాక, చైనా ప్రతిష్ఠ బ్రహ్మాండంగా పెరిగిపోయింది. ప్రధాన పాశ్చాత్య రాజ్యాల సైనిక దళాలలో కూడిన సమితి పేరుతో యుద్ధం చేయగం తాహతు తనకు ఉన్నదని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం నిరూపించుకున్నది.

ఆంతరంగిక చిక్కులు

తీసివల్ల, చైనా కమ్యూనిస్టులు మంచికి ప్రయోజనం కూడా సిద్ధించ గలిగారు. కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల అదిలో ప్రజలు చూపిన ఉత్సాహం సన్నగిలుతున్న సమయం వచ్చి. అటువంటి సమయంలో ప్రజల దేశభక్తిని సమీకరించడానికి ఇది ఉపకరించింది. యుద్ధకాలంలో దేశద్రోహులను అణచివేయటం అవసరమన్న బురుజాతో కమ్యూనిస్టులు తమ రాజకీయ ప్రత్యర్థులపై పెద్ద పెట్టున దెబ్బలేయ గలిగారు. మొత్తంమీద కొరియా యుద్ధం మాస్—సే—టుంగ్ పాలిట గొప్ప వరం అయింది. అంతరంగికంగా చిక్కులు ఎదురవుతున్న సమయంలో ఒక యుద్ధం వచ్చి, అందులో చైనా తీవ్రమైన దెబ్బతినే ప్రమాదం లేకపోయినప్పుడు, ఆ యుద్ధం చైనాకు ప్రయోజనకరంగా పరిణమించగలదన్న పాఠం అయన నేర్చుకున్నాడంటే అందులో అసహజ మేమీ లేదు. కొరియా యుద్ధంలో చైనా దిగ్బంధనానికి గురికాలేదు. ఆ దేశంమీద బాంబులు పడలేదు. దండయాత్ర జరగలేదు. ఈ చర్యలు వీమునున్నట్లయితే సోవియట్ యూనియన్‌వల్ల పరిస్థితి మరింత జటిలం కావచ్చునన్న భయంతో కేవలం కొరియా ద్వీపకల్పానికే పరాజాన్ని పరిమితం చెయ్యాలని అమెరికా, దాని మిత్రరాజ్యాలు అంగీకరించాయి. ఈ కారణంగా విదేశీ భూభాగంలో ఉన్న చైనా సైనిక దళాలు మాత్రమే యుద్ధాన్ని చవిచూడాయి గాని, చైనా భూభాగం మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. చైనా భూభాగానికి వెలుపల మిత్రదుర్గమే కనక ప్రారంభించినట్లయితే తిరిగి రావనే జరుగుతుంది. దీనివల్ల ప్రజల దేశభక్తిని ఉద్దీపింప చేయవచ్చు. కట్టుతిట్టమైన క్రమశిక్షణ అవలంబించటానికి అవకాశం కలుగుతుంది. పైపెచ్చు చైనాలో కొన్ని ప్రాంతాలు కూడా రక్షితమవుతాయి. మావో ప్రభుత్వం అమరం కాక పోయినట్లయితే, నిజాన్ని చెప్పి చెప్పుతున్న సభ్యులను అరెస్టు చేసి వేయటానికి కాదేమో. విదేశీ సామ్రాజ్యవాదులు దురాక్రమణల్లో ఆక్రమించిన భూభాగం కొంత పోయిందని, ఆ భూభాగాన్ని బాగుచేసి "విప్లవకారులు" సంక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారనటంలో సందేహంలేదు. మావోవాదానికి రేఖ సరిహద్దును గూర్చి ప్రచారం, అమలు చేయబడుతున్న ఒప్పందాన్ని చైనా బయటపెట్టవలసి, చైనాలోని ప్రజలు వారిని ఎదిరించేందుకు పూనుకుంటారేమో అని భయపడుతున్నారు. కొరియా యుద్ధం ఆరంభించిన తరువాత ఈ విధమైన ఆలోచనలు వచ్చాయి గాని, చైనా భూభాగం మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. చైనా భూభాగానికి వెలుపల మిత్రదుర్గమే కనక ప్రారంభించినట్లయితే తిరిగి రావనే జరుగుతుంది. దీనివల్ల ప్రజల దేశభక్తిని ఉద్దీపింప చేయవచ్చు. కట్టుతిట్టమైన క్రమశిక్షణ అవలంబించటానికి అవకాశం కలుగుతుంది. పైపెచ్చు చైనాలో కొన్ని ప్రాంతాలు కూడా రక్షితమవుతాయి. మావో ప్రభుత్వం అమరం కాక పోయినట్లయితే, నిజాన్ని చెప్పి చెప్పుతున్న సభ్యులను అరెస్టు చేసి వేయటానికి కాదేమో. విదేశీ సామ్రాజ్యవాదులు దురాక్రమణల్లో ఆక్రమించిన భూభాగం కొంత పోయిందని, ఆ భూభాగాన్ని బాగుచేసి "విప్లవకారులు" సంక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారనటంలో సందేహంలేదు. మావోవాదానికి రేఖ సరిహద్దును గూర్చి ప్రచారం, అమలు చేయబడుతున్న ఒప్పందాన్ని చైనా బయటపెట్టవలసి, చైనాలోని ప్రజలు వారిని ఎదిరించేందుకు పూనుకుంటారేమో అని భయపడుతున్నారు. కొరియా యుద్ధం ఆరంభించిన తరువాత ఈ విధమైన ఆలోచనలు వచ్చాయి గాని, చైనా భూభాగం మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. చైనా భూభాగానికి వెలుపల మిత్రదుర్గమే కనక ప్రారంభించినట్లయితే తిరిగి రావనే జరుగుతుంది. దీనివల్ల ప్రజల దేశభక్తిని ఉద్దీపింప చేయవచ్చు. కట్టుతిట్టమైన క్రమశిక్షణ అవలంబించటానికి అవకాశం కలుగుతుంది. పైపెచ్చు చైనాలో కొన్ని ప్రాంతాలు కూడా రక్షితమవుతాయి. మావో ప్రభుత్వం అమరం కాక పోయినట్లయితే, నిజాన్ని చెప్పి చెప్పుతున్న సభ్యులను అరెస్టు చేసి వేయటానికి కాదేమో. విదేశీ సామ్రాజ్యవాదులు దురాక్రమణల్లో ఆక్రమించిన భూభాగం కొంత పోయిందని, ఆ భూభాగాన్ని బాగుచేసి "విప్లవకారులు" సంక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారనటంలో సందేహంలేదు. మావోవాదానికి రేఖ సరిహద్దును గూర్చి ప్రచారం, అమలు చేయబడుతున్న ఒప్పందాన్ని చైనా బయటపెట్టవలసి, చైనాలోని ప్రజలు వారిని ఎదిరించేందుకు పూనుకుంటారేమో అని భయపడుతున్నారు. కొరియా యుద్ధం ఆరంభించిన తరువాత ఈ విధమైన ఆలోచనలు వచ్చాయి గాని, చైనా భూభాగం మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. చైనా భూభాగానికి వెలుపల మిత్రదుర్గమే కనక ప్రారంభించినట్లయితే తిరిగి రావనే జరుగుతుంది. దీనివల్ల ప్రజల దేశభక్తిని ఉద్దీపింప చేయవచ్చు. కట్టుతిట్టమైన క్రమశిక్షణ అవలంబించటానికి అవకాశం కలుగుతుంది. పైపెచ్చు చైనాలో

భారతదేశంమీద దాడిచేయటంలో చైనీయులు ఆశయాలు ఏమిటో (ప్రొఫెసర్ హడ్సన్ ఈ వ్యాసంలో కూలంకషంగా చర్చించారు. (ప్రొఫెసర్ హడ్సన్ ఆక్సఫర్డ్ సెయింట్ ఆంటోనీస్ కళాశాలలోనూ దూర ప్రాచ్యవ్యవహారాల పరిషత్తు డైరెక్టరుగా ఉంటున్నారు. చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి భారతదేశం అనుసరించవలసిన విధానం ఏమిటి కూడా ఆయన ఈ వ్యాసంలో వివరించారు. —సం.]

జనాభా సరిగా ఉన్న కేంద్రాలపై సమరు దెబ్బ తీసి ప్రభుత్వానికి ముప్పుతెచ్చేపాటి యుద్ధం కాదిది.

ప్రత్యామ్నాయాలు

చైనా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచడానికి మావో—సే—టుంగ్, చైనా కమ్యూనిస్టుపార్టీలోని అతివాదవర్గం రూపొందించిన "బ్రహ్మాండమైన ముందడుగు" కార్యక్రమం విఫలం కావటంతో ఇటువంటి యుద్ధం చెయ్యాలన్న కోరిక సహజంగానే పొడమరించింది. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం చూపుతున్న ఆశలు భగ్నం కావటంలో ప్రజలలో విరుత్సాహం, అసంతృప్తి ప్రబలాయి. కమ్యూనిస్టు కార్యకర్తలలోనే నాయకత్వంమీద విశ్వాసం సన్నగిల్లుతోంది. కాని అసంతృప్తిని యుద్ధం ఎక్కడ సాధ్యమవుతుంది? కొరియా పోరాటాన్ని మళ్లీ ప్రారంభించటం ఒక మార్గం. కాని పెకింగ్ ఇందుకు సిద్ధపడ్డా, రష్యా మద్దతు ఉంటుందన్న నమ్మకం లేదు. రష్యా రక్షణ, అణ్వాయుధాలకి అభించకపోయినట్లయితే, అమెరికాకు కొత్తగా సవాలు విసరటం అత్యంత ప్రమాదకరం. 1950 లో ఉత్తర కొరియా, సోవియెట్ యూనియన్ ప్రోత్సాహంతో యుద్ధం ప్రారంభించింది. కొరియా వ్యవహారాలలో అమెరికా జోక్యం కల్పించుకోరంటూ అమెరికా అధికారులు చేసిన ప్రకటనలు కూడా ఉత్తర కొరియాను ఇందుకు ప్రోత్సహించి ఉండవచ్చు. కాని దక్షిణ కొరియామీద జరిపిన దండయాత్ర విఫలం కావటంతో, పోడిపోయిన ఉత్తర కొరియన్లకు అండగా కమ్యూనిస్టు చైనా రంగంలోకి దిగింది. చైనీయులను రక్షించడానికి రష్యా సంసిద్ధంగా ఉంది.

కాని ఈనాడు అమెరికాతో యుద్ధం చేయకుండా దక్షిణ కొరియామీద కొత్తగా దెబ్బతీయటం సాధ్యంకాదని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. (దక్షిణ కొరియాలో ఇంకా అమెరికా సైనికదళాలు ఉన్నాయి.) అంతేకాక అణాంటి దండయాత్రకు మాస్కో సహకారం కనీసం క్యూబా విషయం స్థితి తొంగే పరకూ—లభించకపోవచ్చు. ఒకవేళ చైనా; అమెరికాతో యుద్ధానికి దిగటం అంటూ జరిగి, శాంతి మహాసముద్రప్రాంతంలో అమెరికా అణ్వాయుధ శక్తికి తీవ్రమైన అణ్వాయుధాలను రష్యానుంచి సహాయంగా పొందినా, దానివల్ల మాస్కోమీద విరిగిన అధారపడవలసిన పరిస్థితి పెకింగ్‌కు దాపరిస్తుంది. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం మనుగడే రష్యాతో చేసుకునే ఒప్పందంమీద ఆధారపడి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులను మావో కావాలని కోరితెచ్చుకోడు.

ఫార్మోజామీద కొత్తగా దాడి చెయ్యడానికైనా ఈ ఆలోచనలే పట్టాయి. సోవియట్ య

ఖమ్మం జిల్లాలో దుక్క ఇనుము కర్మాగారం

యల్లందులో స్థాపనకు ప్రభుత్వం అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 12: ఖమ్మంజిల్లా, యిల్లందులో సంవత్సరానికి లక్ష టన్నుల ఉత్పాదకశక్తి గలిగిన దుక్క ఇనుము కర్మాగారమును ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వము కళింగ ఇండస్ట్రీస్‌కు లైసెన్సునిచ్చారు. ఈ కర్మాగారము స్థాపనకు ఏడు లేక ఎనిమిది కోట్ల వరకు ఖర్చు అవుతుంది.

భారత ప్రభుత్వ ఇనుము, ఉక్కు కంట్రోలరు ఆంధ్రప్రదేశ్‌లో సాలీనా కొన్ని టన్నుల ఉత్పాదనకి గలిగిన మూడు రోలింగ్ మిల్లుల ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. ఈ మిల్లులను అనపర్తి, గుంతకల్లు, హైదరాబాదులో ఏర్పాటు చేస్తారు.

హైటెంపస్, లోటెంపస్ ఇనుము లేటర్లు ఉత్పత్తికి ఒక పరిశ్రమను ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ దరఖాస్తులను భారత ప్రభుత్వమువారు మాత్రం వాయముగా అంగీకరించారు. అయితే ఈ లైసెన్సులను ప్రవేటు పార్టీలకు ఇవ్వకూడదనే పరకు పెట్టారు.

రాజమండ్రిలోని సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్సుకు మరో 7 వేల కొండల్ స్పిండిల్సు అమర్చుటకు అనుమతి ఇచ్చారు.

లో టెంపరేచర్ కార్బొనైజేషన్ కర్మాగారం

కొత్తగూడెంలో త్వరలోనే వ్యాపార రంగములో కోజుకు 800 టన్నుల శక్తిగలిగిన లో టెంపరేచర్ కార్బొనైజేషన్ ప్లాంటును స్థాపించనున్నారు. ఈ పథకమునకు రు 2 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా.

బోధన్‌లో కాగితం మిలు

ప్రస్తుతపు నూటనల వనుసరించి త్వరలో నిజామ్ షుగర్స్‌లో వ్యాపార రంగంలో కాగితము కర్మాగారము ఏర్పడనున్నది. రోజుకు 100 టన్నుల కాగితము తయారు చేసే ఈ కర్మాగారము స్థాపనకు రు 1½ కోట్ల ఖర్చు అంచనా వేస్తున్నారు. ఈ కర్మాగారమును ప్రభుత్వరంగములో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తిరువాంకూరు సంస్థానమువారు దీని వ్యాపార రంగానికి కృషిలాలని నిశ్చయించారు.

వ్యాపారస్థుల దగ్గరనుండి వివిధ వ్యాపారాలను పరిశీలించి పార్టనర్షిప్ లిమిటెడ్ కంపెనీతో అనుబంధమున్న ఒక సాంకేతిక సంస్థ దరఖాస్తు, భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయబడింది. దరఖాస్తు దారులతో సహకరిస్తున్న విశ్రాంతి పొందే తెలుగు సాంకేతిక ప్రముఖులు స్థలపరిశీలన చేసి ప్రాజెక్టు నివేదికను సమర్పించారు. నైజాం షుగర్ ఫాక్టరీనుండి చెరకుకు సప్లి పరిధరా కొనుగోలు దరఖాస్తు దారులు రాయబారాలు జరుపుతున్నారు.

పంటకు కిరోసిన్ వాడకం తగ్గించాలి

కేంద్ర మంత్రి మాలవియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 13: దేశంలో పంటకు కిరోసిన్ నూనెను విస్తృతంగా వాడక పోయినట్లయితే ఇతర్థిద్రవ్యం పొదుపు చేయవచ్చునని, కిరోసిన్ బదులు తగినంత బొగ్గు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందనీ కేంద్ర ప్రభుత్వ గనుల, ఇంధన సాధనాల మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోక్‌సభలో చెప్పారు.

పెట్రోలియం పరిశుద్ధకరుడు, ముఖ్యముగా మోటారు చమురుకు దేశమింగ్ తగ్గించేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి పునరుద్ఘాటించారు.

వారు చేసిన ప్రకటనలో ఇంకా ఇటా ఉంది: "పెట్రోలియం పరిశుద్ధకుల పరిధరా, నిల్వలు సంతృప్తికరంగానే వున్నాయి. నిజానికి మోటారు చమురుకు సంబంధించి సంతృప్తికరమైన అవసరాలకు మించిన తయారవుతోంది. అయినప్పటికీ కిరోసిన్ వాడకాన్ని తగ్గించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కేవలం రవాణా చిక్కుల దృష్ట్యానే ఈ మాట చెప్పవలసి వస్తోంది.

పెట్రోలు పరిశుద్ధకుల పరిధరా వాటిని నిల్వచేసే ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయని, ఇందుకోసం ఒక పథకం అమలు జరపడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ మాలవియా చెప్పారు.

ఇతర దేశాలలో తాను పర్యటించి తెచ్చిన విషయాన్నంతా వివరిస్తూ, ప్రతిచోట తమ అనుకున్న పని సంతృప్తికరంగా నెరవేరిందని ఆయన చెప్పారు. రష్యా, పోలండు, భారతదేశంలో నూ కిరోసిన్ అభివృద్ధికి సహాయం చేయడానికి సామాన్యంగా అంగీకరించాయనీ కూడా శ్రీ మాలవియా తెలియజేశారు.

స్కూటర్ల ఉత్పత్తి

మరో 3 సంస్థలకు లైసెన్సులు మంజూరు

శ్రీ సుబ్రమణ్యాల వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 12: స్కూటర్ల ఉత్పత్తికి ఇంతకుముందు లైసెన్సు లిచ్చిన రెండు సంస్థలకు కాక మరో మూడు సంస్థలకు ప్రభుత్వం లైసెన్సు లిచ్చిందని వాటిలో ఒకటి ఈ నెలలోనే చాలు. ఒకటి అమ్ముకొనికి విక్రయించేస్తున్నదనీ మిగతా రెండు సంస్థల వద్ద కొద్ది నెలలో ఉత్పత్తి ప్రారంభించగలమని భావిస్తున్నామని నేడు రాజ్యసభలో పరిశ్రమల మంత్రి, శ్రీ సి. సుబ్రమణ్యం ఒకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చిన్న కారుల నిర్యాణం

పరిమించినట్టు మొరార్జీ

న్యూఢిల్లీ, నవంబరు 12: చిన్న కారు ప్రాజెక్టు వివాదం నేడు పార్లమెంటు సమయంలో రాజ్యసభలో తిరిగి తలెత్తింది.

ఈ ప్రాజెక్టుకు ప్రణాళిక సంస్థ రెనాల్ చేసిన ప్రతిపాదనను మరోసారి భారతీయ సంస్థ చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఎందుకు అంగీకరించలేదని ప్రశ్నలు ప్రశ్నించగా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ ప్రాజెక్టు తృతీయ ప్రణాళికలో నిధి కాదని పైగా విదేశీ ద్రవ్యం కోసం అడవి వున్నదని అంగువల్ల ప్రభుత్వం ఆ ప్రాజెక్టును ప్రస్తుతానికి పరిమించటానికి నిర్ణయించుకున్నదని తెల్పారు.

ప్రస్తుత కిష్ట పరిస్థితుల దృష్ట్యా కార్ల ఉత్పత్తికి ముగ్గురు ప్రయివేటు ఆటోమొబైల్ ఉత్పత్తిదారులకు మంజూరు చేసిన విదేశీద్రవ్యాన్ని పెంచే విషయం ప్రభుత్వం పరిశీలించిందా అని ఒకరు ప్రశ్నించగా ప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలించిందని శ్రీ దేశాయ్ తెల్పారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి

నాయక్‌కు అవకాశం

బొంబాయి, నవంబరు 12: రక్షణ మంత్రిగా త్వరలో కేంద్రప్రభుత్వంలో చేరనున్న శ్రీ వై. బి. చవన్ స్థానే, మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి సూచింపబడుతున్న ముఖ్యులందరిని మహారాష్ట్ర మంత్రులు, శ్రీ చవన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని నేడు హామీయిచ్చారు.

శ్రీ చవన్‌కు వీడ్కోలివ్వటానికి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యవర్గం ఏర్పాటు చేసిన దనూ పేశంలో ప్రసంగించినప్పుడు యీ మంత్రులు పై విధంగా వాగ్దానం చేశారు.

తనలో యింతవరకు విశ్వాసంతో పని చేసినందుకు శ్రీ చవన్ పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ విశ్వాసాన్ని అభివృద్ధిపరచి, కొత్త నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేటట్లు తనపట్ల వారికి గల నమ్మకాన్ని పూర్తిగా వినియోగిస్తానన్నారు.

శ్రీ చవన్ స్థానే మహారాష్ట్ర ముఖ్యమంత్రి కాగల వ్యక్తులలో, రెవెన్యూమంత్రి శ్రీ ఎ. పి. నాయక్ పేరు ఎక్కువగా వినవస్తున్నది.

శ్రీ చవన్ నిర్ణయానికి బద్ధులై ఉంటామని నేడు హామీ ఇచ్చిన ముఖ్యుల పేరులు శ్రీయుతులు యం. యస్. కన్నువార్, డా॥ జి. బి. ఖేడ్కర్, శ్రీ డి. యస్. దేశాయ్, శ్రీ పి. వి. నాయక్ వీరిలో శ్రీ కన్నువార్ బాగా సీనియర్ మంత్రి.

కలకత్తాలో కమ్యూనిస్టులకార్యాలయంపైదాడి

కాగితాలు దగ్ధం: పోలీసు దర్యాప్తు

కలకత్తా, నవంబరు 13: నిన్న రాత్రి కొందరు కోపోద్రిక్తులైన ప్రదర్శకులు ఉత్తర కలకత్తాలోని కమ్యూనిస్టు కార్యాలయంపైనా, కమ్యూనిస్టుల ఆధీనంలో వున్న ఒక కార్మిక సంఘం కార్యాలయం పైనా దాడిచేసి, సామానులు విరగగొట్టి, కాగితాలకు నిప్పు ముట్టించారు.

అంతలో పోలీసులు వచ్చి ప్రదర్శకులను పారద్రోలారు.

ఈ రెండు సంఘటనలు ఒక్కసారిగా జరిగాయి. మంటలు అర్పడానికి అగ్నిమాపకదళం వారి సహాయం కావలసి వచ్చింది.

ఇప్పటికు పోలీసులు ఈ పనిచేసిన వారికోసం వెదుకుతున్నారు.

జాతీయ రక్షణనిధికి ఆంధ్ర యువతీ మండలి వితరణాలు

710 గ్రాముల బంగారం: 580 నగదు

జిల్లాలలో చిన్నపిల్లలుకూడా ఐదు పదిగా చందా వేస్తున్న వైనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: నిన్న హైదరాబాదు మహిళా సమావేశంలో జాతీయ రక్షణనిధికి 710 గ్రాముల బంగారము, 580 రూపాయల నగదు వసూలైంది. ఈ వసూలయిన బంగారాన్ని, నగదును యువతీ మండలి అధ్యక్షురాలు రాణీ సరళాదేవి, కార్యదర్శి శ్రీమతి శ్యామలా దేవి గారు ముఖ్యమంత్రికి అందజేశారు.

ఈ సమావేశానికి శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీమతి సుశీల, శ్రీమతి సీతా కుమారి, శ్రీ శ్రీమతి సుబ్రహ్మణ్యం చైనాదురాణి మాను ఖండిస్తూ మాట్లాడారు.

ఈ సందర్భంలో లభించిన వివరాలు వివరాలు యివి: శ్రీమతి సుశీల రు. 200; శ్రీ ప్రమదా మండలి రు. 125; శ్రీమతి కే. వి. రంగారెడ్డి రు 100; శ్రీమతి రాణీ సరళాదేవి - రెండు బంగారు గాజులు, గొలుసు, శ్రీమతి ఎడం రత్నమాల - ఉంగరం; శ్రీమతి సురమూర్తి - 2 గాజులు; శ్రీమతి బహ్మానందరెడ్డి గాజులు; నిట్టా సీతమ్మగారు - 2 గాజులు; శ్రీమతి కల్వకుర్తి సరస్వతి - ఒక గాజు; శ్రీమతి హేమవతి ప్రసాద్ - చెవిపోగులు; శ్రీమతి సంజీవరెడ్డి - 2 గాజులు, ఒక గొలుసు; శ్రీమతి తిమ్మారెడ్డి - ఒక ఉంగరం, ఒక నవరసు; శ్రీమతి జయప్రదాదేవి - రెండు దిద్దులు; శ్రీమతి సీతాకుమారి - రెండు గాజులు; శ్రీమతి ఇల్లింగుల శ్యామలాదేవి - 4 గాజులు; శ్రీమతి లీలా గోపాలరావు - బంగారు నగలు, శ్రీమతి జేవి వెంకటరెడ్డి - ఒక గాజు; శ్రీమతి లక్ష్మీబాయ్ - 5 గాజులు; శ్రీమతి కాజ జానకీదేవి - 1 నవరసు; శ్రీమతి మాణిక్యమ్మ - 3 గాజులు; శ్రీమతి బొప్పన శకుంతలాదేవి - ఒక నవరసు; శ్రీమతి కె. ఎన్. రావు - మూడు నవరసులు; శ్రీమతి హేమలతా రెడ్డి రెండు నవరసులు; శ్రీమతి ఏ. శ్యామలాదేవి రెండు జతల గాజులు; శ్రీమతి శకుంతలా టాగూర్ 2 గాజులు; శ్రీమతి కాంతారెడ్డి ఒక గాజు, కొన్ని చిన్నవసలు; శ్రీమతి ఆదిశ్వరి - ఒక ఉంగరం; శ్రీమతి ఏ. సి. సు బ్బారెడ్డి - 2 గాజులు; శ్రీమతి పి. కె. ఇందిర - కొన్ని చిన్నవసలు; శ్రీమతి రామచంద్రారెడ్డి కొన్ని చిన్నవసలు, ఒక గొలుసు; శ్రీమతి రత్నమాజర్ గ్రామువంగారం; శ్రీమతి చాపకంటి యుగేశు - మూడు ఉంగరం; శ్రీమతి రాజుపాటి శారద - ఒక ఉంగరం; శ్రీమతి వి. తారమ్మ - 2 ఉంగరాలు; శ్రీమతి టి. సుబ్బలక్ష్మి - ఒక గాజు; శ్రీమతి లక్ష్మీకుమార్ - ఒక ఉంగరం; శ్రీమతి కే. వి. రంగారెడ్డి - ఒక ఉంగరం; శ్రీమతి నాగలక్ష్మమ్మ - ఒకటిరాతి ముక్కు పుడక; శ్రీమతి ఎస్. సీతారాణి - చెవిపోగు; శ్రీమతి కలిసి పూడి కృష్ణవేణమ్మ - ఒక ఉంగరం.

పాతవైరం కారణంగా 2 వర్గాలమధ్య సంఘర్షణ

20 మందికి గాయాలు: 22 మంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: ఆదివారంరాత్రి హనూల్ బస్ రిసాల అబ్దుల్లాలో రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో 20 మందికి పైగా గాయపడ్డారు. వారిలో 4 గురికి తీవ్ర గాయాలు తగిలాయి.

పోలీసు బృందం వచ్చి పరిస్థితిని అదుపులో పెట్టింది. 22 మందికి పైగా అరెస్టు చేయబడ్డారు, మరో 6 గురు పారిపోయారు.

భీమయ్య అనే వ్యక్తి కొంతమందితో కలిసి మద్యం సేవిస్తూవుండగా బస్తీ అనేవారి బృందం దాడి చేసిందని అందుకు ప్రతీకారంగా భీమయ్య తన జట్టుతోపాటు బస్తీ, బస్తీజట్టు వారి గుడిసెలపై దాడిజరిపాడని రెండుపక్షాల వారు బడితెలు, ఆయుధాలను ప్రయోగించారని పోలీసులు తెల్పారు.

ఈ సంఘర్షణకు పాతవైరం కారణమని తెలుస్తున్నది.

తిరువేంద్రం, నవంబరు 12: నేటి వరకు కేరళ ముఖ్యమంత్రి రక్షణనిధికి దాదాపు 8 లక్షలు వసూలైంది. జిల్లా కేంద్రాల వసూళ్లుకూడా యిందులో చేరి ఉన్నాయి.

అన్నిరాష్ట్రాలతో సమానంగా కాశ్మీర్ సహకారం

సరణ్ సింగ్ హామీ

గ్వాలియర్, నవంబరు 6: భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రమైనా ఎటువంటిభాగమో కాశ్మీర్ కూడా అట్టి భారతభాగమేనని, భారతదేశానికి కీలకమైన విలనట్టం కాశ్మీర్ అదృష్టమని జమ్మూ, కాశ్మీర్ పబ్లిక్ ఇంజినీరింగ్ సర్వీసు యువరాజా కరణ్ సింగ్ నిన్న ఇచట విల్లడించేశారు.

గ్వాలియర్ పురపాలకసంస్థ తమ గౌరవార్థం పౌరసన్మానం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ వారు ప్రస్తుతం చేసే గురుత్వకరణాద్వారా మన ప్రాంతాన్ని కొంతకేంద్రకు ఆక్రమించుకొని వుంటే వుండవచ్చునుకాని అంతిమ విజయం మనదేనని వారు స్పష్టం చేశారు. ఇందుకు తతిమా ప్రాంతాల వారితో పాటు కాశ్మీర్ ప్రజలు తమ హృదయపూర్వక సహకారాన్నిస్తారని వారు తెల్పారు.

బ్రిటన్‌లోని అమెరికా అణురాకెట్ల వినియోగం

లండన్, నవంబర్ 6: బ్రిటన్‌లో వుంచబడిన అమెరికా అణురాకెట్లను అమెరికన్లు బ్రిటిష్ ప్రభుత్వానుమతితో మాత్రమే వినియోగించగలరని నేడు బ్రిటిష్ ప్రధాని, శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ కామన్స్ సభలో వెల్లడించేశారు.

అమెరికా సేనలకు కొన్ని బ్రిటిష్ స్థావరాలను యివ్వటంలో చేసుకున్న ఏర్పాట్ల ప్రకారం అత్యవసర పరిస్థితులో ఈ స్థావరాల వాడుకవిషయం రెండు ప్రభుత్వాల సంయుక్త నిర్ణయంపై ఆధారపడి వుంటుందని వారు వెల్లడిచేశారు.

భారత్‌పై చైనా దండయాత్రకు కారణాలు

ఇకేడాతో చర్చలో మాక్మిలన్ లార్డ్ హోంల వివరణ

లండన్, నవంబరు 12: జపాన్ ప్రధాని, శ్రీ హయాటో ఇకేడా బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేటి మధ్యాహ్నం రెండుగంటలసేపు భారత-చైనా సరిహద్దు వివాదం గురించి చర్చించారు.

ఈ సరిహద్దు వివాదంతలెత్తటానికి గల కారణాలను, వాస్తవిక పరిణామాలను గురించి వారిరువురు సమాలోచనలు జరిపినట్లు జపాన్ ప్రధాని తిరుపు ఒకరు తెల్పారు.

ఈ సమాలోచనలో బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోంకూడా పాల్గొన్నారు.

శ్రీ ఇకేడాకు విదేశాలలో కలుసుకుబడిని పోగొట్టటానికి, భారత, పాకిస్తాన్ దేశాలమధ్య వుత్పన్నమైన తగవు పెంచేందుకు భారతి అర్థికాభివృద్ధి ప్రాజెక్టులకు అంతిగాయం కలిగించేందుకు, వ్యవసాయంలో వినియోగించబడు కాలా ఈ సంఘర్షణకు దిగినట్టు బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ మాక్మిలన్, లార్డ్ హోం సూచించారని తెలుస్తున్నది. చైనా ముందుగా గుణించుకొని ఈ సంఘర్షణకు దిగినటుగా బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ మాక్మిలన్ తెల్పారు.

ఈ తెగలలో పాశ్చాత్య ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న కమ్యూనిస్టు చైనా సమస్యను గురించి శ్రీ ఇకేడా శ్రీ మాక్మిలన్ తమ అభిప్రాయాలను పరస్పరం వ్యక్తంచేసుకున్నారు.

రాజకీయాలు, వ్యాపారం మన్యస్పష్టమైన సరిహద్దు నవుంచి ప్రభుత్వేతర ప్రాతిపదికి పై చైనాతో వ్యాపారాన్ని విస్తరింపచేయటానికి జపాన్ ప్రభుత్వం నిర్ణయించుకున్నదని జపాన్ ప్రధాని తెల్పారు.

జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా నేడు బ్రిటిష్ ప్రధాని, శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌తో జరిపిన చర్చల్లో బ్రిటన్ సమీపిపణిలో చేతి అణుకోళాలు, చైనా - భారత్ సంఘర్షణ, బడుగుదేశాలకు సహాయం మున్నగు అంశాలు వున్నట్టు నేటి రాత్రి బ్రిటిష్ అధికారవర్గాలు వెల్లడిచేశారు.

బ్రిటన్ భూగర్భంలో అణ్వాస్త్ర పరీక్షకు నిర్ణయం

అయితే ఇది కొత్తపరీక్షలకు నాందికాదని వివరణ

పర్యవేక్షణకు రష్యా అంగీకరిస్తే అన్ని పరీక్షలపై నిషేధానికి బ్రిటన్ సిద్ధం

లండన్, నవంబర్ 13: గత సంవత్సరం సోవియట్ యూనియన్ స్వచ్ఛంద మోరటోరియంను ఉల్లంఘించినమీదట పాశ్చాత్య రాజ్యాలు తిరిగి అణ్వాస్త్ర పాటవపరీక్షలు ప్రారంభించటం తమకు "తీవ్ర ఆఘాతం" కలిగించినా, తప్పనిసరి అయిందని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ గత రాత్రి విశదంచేశారు.

త్వరలో బ్రిటన్ భూగర్భంలో చేయనున్న అణ్వాస్త్ర పాటవపరీక్ష, కొత్త పరీక్షలకు నాంది కాదంటూ బ్రిటిష్ రక్షణమంత్రి శ్రీ పీటర్ థార్నీ కాస్ట్ ఇచ్చిన హామీని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

తమ ఖేర్పాట్ల నిమిత్తం రష్యా వారికి, అమెరికావారికి, మరుకు అంగీకారం కుదిరినంతనే, అణ్వాస్త్ర పాటవపరీక్షల నిషేధం విషయమై అందరికంటే ముందు బ్రిటన్ సహకరిస్తుంది. అయితే రాజ్యాలు ఏమి చెబుతున్నాయో, అని చేస్తాయన్న సమ్యక్కం కలగటానికి ఈ అంగీకారం అవసరం." అని ఆయన విశదంచేశారు.

త్వరలో ఒక అణ్వాస్త్రాన్ని భూగర్భంలో పరీక్షించే నిమిత్తం బ్రిటన్ ఏర్పాట్లు చేసిందని రక్షణమంత్రి శ్రీ పీటర్ థార్నీ క్రాఫ్ట్, నేడు కామన్స్ సభలో వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రకటించారు.

అత్యవసర సైనిక లక్ష్యాలకోసం ఈ పరీక్ష చేయవలసివచ్చిందనీ, కొత్తగా మరికొన్ని పరీక్షలకు ఇది నాంది కాదనీ ఆయన చెప్పారు.

"బ్రిటన్, అమెరికాల మధ్యజరిగిన ఏర్పాటువల్ల బ్రిటిష్ అణ్వాయుధాల అభివృద్ధికి సంబంధించిన ఒక శాస్త్రీయ ప్రయోగాన్ని, గత మార్చిమాసంలో నెవడాలోని భూగర్భంలో నిర్వహించటం జరిగింది."

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎట్టుపై అందముగా కేశముల పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తలకు మరియు కేశములకు గ్రక్కము తప్పకుండా మర్దనము చేయడము అలవాటు కుటుంబములో నేడు పరిపాటి అయింది. ఈ రీతిగైన పనితో బాగు ఒత్తుగా, పొడుగా పెరుగుటను, కేశములు నిగనిగలాడుతూ కోరమ చేకూర్చుటను చూచుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.

బాట్లలో కనపడే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ మెచ్చుకొంటారు.

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

(CHO.B.4.TELL)



మీ జీవితాన్ని బీమా చేయుటను నిశ్చయించడంతో దక్షత మార్గాన్నే అనుసరించారన్నమాట— ఇదే మీ రాబోవు అవసరాలకు, కుటుంబ భద్రతకు సమకూర్చుతుంది.

అయితే యింకా ఆలస్యమెందుకు ?

మీ దరఖాస్తుతో కూడా మొదటి ప్రీమియం పూర్తిగా చెల్లించండి

ఇందువల్ల జరిగేది

త్వరగా మీ దరఖాస్తు పరిపూర్తి అగుట

త్వరగా మీ కుటుంబానికి భద్రత చేకూరుట

అంతేగాక

పూర్తి ప్రీమియములతో వచ్చిన ప్రతిపాదనలన్నియు అంగీకరించబడిన తర్వాత, త్వరగా పట్టాలు తారీ చేయుట సాధ్యమగును.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

'బాలి, బాలి, బాలీ!'

జీవన విన్నాణంలో, జీవించడంలో ప్రత్యేకతలో విశిష్టమైన వారు పంజాబీలు.

ప్రాచీన పద నృత్యంలో వారు పాల్గొంటున్నవుడు వారిని చూసి తీరాలిగాని వర్ణించ నలవీదు. నృత్యం చేస్తూ పాడుతారు. "బాలి, బాలి." అని వీరు అప్పుడప్పుడు నిదానాలు చేస్తూ వుంటారు. అంటే ఇది ముచ్చటగా ఒకరి నొకరు పిలుచుకొనడమన్నమాట. జీవన విన్నాణ మెరిగిన వారికి అరవిందర్ ఎంతో ముచ్చటగా వుండగలవు.

పాన్‌షర్టైడ్ ప్రింట్లు: కోల్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ మైన్. 3602, 3612.

ధోవతులు: రాజా స్పెషల్, రాణిస్పెషల్ జనతా స్పెషల్, ప్లాటినమ్.

ప్రింట్స్: ప్రింటెడ్ లాన్స్, వాయిల్స్, పాప్లిన్స్, ప్రింట్ విత్ ప్రింట్ చీరలు

సుటింగ్స్: గాబర్డిన్, టస్సార్.

షర్టింగ్స్: స్ట్రయిప్, చెక్, దోతీ, పైజామా అనేక రంగుల బుటాలు.

2×2 పూర్తి వాయిల్స్ - లినో, బుటాస్.

Arvind Quality FABRICS

అరవింద్ మిల్స్ లి. అహమ్మదాబాద్-2

SANFORIZED

వ్యవసాయం కోసం ఇచ్చే విద్యుత్ రేట్లు తగ్గింపు

అధికోత్పత్తి నిమిత్తం రాష్ట్రం నిర్ణయం: ఆంధ్ర తెలంగాణాలకు ఒకేవిధంగా వర్తింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు నవంబరు 12:

రాష్ట్రంలో అధికాహారోత్పత్తిరోసం ఆంధ్రలోను, తెలంగాణాలోను, వ్యవసాయపు పనులకు సరిఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

గ్రామీణ ప్రణాళికా మంత్రి శ్రీ వల్లి నారాయణరెడ్డి, నేడు ఈ విషయాన్ని వ్యక్తంచేశారు.

ఆయన ఇంకా ఇల్లా అన్నారు: ప్రస్తుతం ఆంధ్రలోకన్నా, తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లు అధికంగా వున్నాయి. దేశంలో నిర్వహించిన అత్యవసర పరిస్థితి వున్నప్పటికీ వ్యవసాయోత్పత్తి ఇప్పటికు అధికం చేయవలసివుంది. కాబట్టి, వ్యవసాయదారులకు సేద్యం నిమిత్తం సరఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తిరేట్లను ప్రభుత్వం తగ్గిస్తున్నది. ఇప్పటికు రాష్ట్రంలో ఈ రెండు ప్రాంతాలలోను ఒకే విధమైన తక్కువ రేటులు అమలులో వస్తుంది.

సరసమైన ధరలకు ఆహారం సరిఫరా

శ్రీ పాటిల్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 13: నాయకులకు, పౌర జనాభాకు సరసమైన ధరలలో తగినంత ఆహారాన్ని సరఫరా చేయటానికి ఎటువంటి చర్యనైనా తీసుకుంటామని ఆహార, వ్యవసాయ శాఖలమంత్రి, శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రజలకు హామీ నిచ్చారు.

ఆహార విషయంలో భారతదేశం అందోళన చెందవలసిన అగత్యంలేదని ఎటువంటి అకస్మిక పరిణామాలు వచ్చినప్పటికీ ఎదుర్కొనటానికి వీలుగా భారత్‌కు గోధుమలు, బియ్యం, పప్పుదినుసులు, అవసరమైనంత నిల్వలు వున్నాయని ఆదిగాక సి. ఎల్. 480 పథకంక్రింద అమెరికానుండి ఆహార పదార్థాల దిగుమతి జరుగుతున్నదని వారు వివరించారు.

నెహ్రూకు కొలంబియా అధ్యక్షుని సలహాలు

న్యూఢిల్లీ, నవంబరు 12: భారతదేశ రక్షణ నిధికి యిచ్చిన తమ తోడ్పాటు కొలంబియా అధ్యక్షుడు పంపిన ఒకానొక ప్రతిని శ్రీ నెహ్రూకు అందింది.

భారత్-చైనా సంఘర్షణ

సమితిలో ఎట్టి చర్యా తీసుకోనలేదని శ్రీ హిత్

లండన్, నవంబరు 12: ఆఫ్రో-ఆసియా రాజ్యాల సమాలోచనలద్వారా భారత్, చైనాదేశాలమధ్య తప్పందానికి మరలులు రచించటానికి సమితిలో ఎట్టి చర్యా తీసుకున్నారని కామన్సు సభలో నేడు ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ సహాయ విదేశాంగమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ అటువంటి చర్య తీసుకోవలం జరగలేదని తెల్పారు.

తటస్థ రాజ్యాలు సంప్రతింపులకు ప్రతిపాదనలు చేస్తే ప్రయోజనకరంగా వుంటాయా అని వారు ప్రశ్నించగా హీత్ తటస్థ రాజ్యాలు సహాయానికి ప్రతిపాదనలు చేస్తే అది వాటికి ప్రయోజనకరమని తెల్పారు.

కోటి 52 లక్షలు: 26809 గ్రాముల బంగారం

జాతీయ రక్షణనిధికిగాను నెహ్రూకు అందిన మొత్తం

న్యూఢిల్లీ, నవంబరు 13: జాతీయ రక్షణనిధికి గాను, ప్రధాన మంత్రికి యింతవరకు 1 కోటి 52 లక్షల 50 వేల రూపాయలు, 26809 గ్రాముల బంగారము లభించినట్లు నిన్న యిక్కడ ప్రకటన జరిగింది.

మైసూరులో 8 లక్షలు

బెంగుళూరు, నవంబరు 12: మైసూరు రాష్ట్ర రక్షణనిధికి యిప్పటికు రు 8,18,768-59 న. పై వసూలైనట్లు అధికారిత్యా నేడొక ప్రకటన జరిగింది.

భారత ప్రజల [illegible] ఏమీలేదు రాలేదు! కమ్యూనిస్టు పార్టీ!

భారత కమ్యూనిస్టుపార్టీపై చైనా విమర్శ: పార్టీ తీర్మానం ప్రకటన

పెకింగ్, నవంబరు 13: చైనా పత్రికలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీ నెహ్రూను సమర్థించడం, గురించి ప్రకటనను ఖండిస్తూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గురించి పత్రికా వార్తా సంస్థ అందించిన వార్తలను ప్రకటించాయి.

ఈ వార్తల్లోనుండి భారతదేశం చైనా అనుకూల కమ్యూనిస్టు వర్గం అభిప్రాయాలను గురించిన వార్తలుగూడా ప్రకటింపబడినాయి.

కాని చేదు విమర్శ వేరే వ్యాఖ్యానం ఏమీ ప్రకటింపబడలేదు.

చైనా కమ్యూనిస్టు పార్టీ ఈ మధ్య భారత కమ్యూనిస్టులు శ్రీ నెహ్రూను బలపరచడాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ "భారతీయ కమ్యూనిస్టులు స్వంతంగా లౌకికవాదులమని, లెనినిస్టులమని అనుకుంటున్నారు. భారతప్రజల పక్షాన యేమీ చేయలేకపోయారు. అంతేకాక వీరు అంతర్జాతీయ కమ్యూనిస్టులను తోసిపుచ్చారు. మార్క్సిజం లెనినిజం సూత్రాలను గూడా వ్యతిరేకించారు. దారితప్పి పనిచేస్తున్నారు" అన్నది.

రాష్ట్రపతి పై అయూబ్ ఖాన్ సూచనలు

ఉత్తరం ఏమీ రాలేదని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13: కాశ్మీర్ సమస్య పరిష్కారంకోసం భారత ప్రధాన మంత్రికి రాయబడుతున్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు చెప్పిన మాటలకు అనుగుణంగా ఈ తరం ఏమన్నా అక్కడినుంచి వచ్చినదా అని రాజ్యసభలో శ్రీ నెహ్రూను సభ్యులు ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ అటువంటి ఉత్తరం ఏమీ రాలేదని సమాధానం ఇచ్చారు.

మేజర్ థాపా, సుబేదార్ జోగీందర్ ల ప్రతాపం

పరమవీరచక్ర గ్రహీతలు

న్యూఢిల్లీ, నవంబరు 18: లడక్, నీఫా ప్రాంతాలలో చైనా దురాక్రమణ దాడులపై జరిపిన వీరావేశంలో అమిత శౌర్య సాహసాలను ప్రదర్శించినందుకు శ్రీ॥ శే॥ మేజర్ ధనసింగ్ థాపా, సుబేదార్ జోగీందర్ సింగ్ (కడబడుటలేదు), సిక్కు రెజిమెంటు, లకు పరమ వీరచక్రాలు బహూకరింపబడ్డాయని ప్రకటింపబడింది.

మేజర్ ధనసింగ్ థాపా లడక్‌లోని ఒక అగ్రపర్వతానికి అధిపతిగా ఉండేవారు. అతనితో బాగు 20వ చీనీయులు ఈ పర్వతంపై దాడి చేశారు. శ్రీ థాపా నాయకత్వంలో భారతి జవాన్లు దాడిని విరోధించారు. శత్రువులలో పెక్కుమందిని సంహరించారు. మళ్ళా చైనీయులు అధిక సంఖ్యలో వచ్చి కొట్టులు జరిపారు. భారతి జవాను ఈ సారి కూడా శత్రువులకు విశేషనష్టం కలించి తిరోముఖం పట్టించారు. మూడోసారి చీనీయులు దాడిజరిపి పర్వతాన్ని చుట్టు ముట్టినప్పుడు శ్రీ థాపా శత్రువులను ముఖాముఖి ఎదుర్కొని తారిలో కొందరిని చంపివేశారు. చివరకి వారు శత్రువులచేతిలో మరణించారు.

నీఫా ప్రాంతంలోని టాంగ్ పెంగ్ లా పర్వతంలో వున్న ఒక స్థావరానికి సుబేదార్ జోగీందర్ సింగ్ అధిపతి. అతనితో బాగు 28వ చీనీయులు మూడుసార్లు దాడిజరిపారు. భారతి జవాన్లు శత్రువులకు విశేషనష్టం కలించారు. సుబేదారికు తోడేలా గాయంగిలివప్పటికీ స్థావరాన్ని శత్రువులకు అప్పజెప్పటానికి నిరాకరించారు. చైనీయులు అమిత సంఖ్యలో వచ్చి పడుతూవుండటంతో సుబేదార్, మరికొద్దిమంది చైనీయులను స్వయంగా ఎదుర్కొని శత్రువులలో కొందరిని హతమార్చారు. తిరిగి వారు శత్రువుల చేతిలో చిక్కారు.



"పల్కాన్ ఫుల్లీ"లకు
(ఆకర్షవంతమైన పరతులమీద)
స్థాకిస్టులు కావలెను

"వల్కాన్" పవర్ ట్రాన్స్‌మిషన్ ఫుల్లీలు విద్యుత్ పరిమాణములో ఇండియాలో తయారయ్యేవానిలోకి శ్రేష్ఠమైనవి

వివరములకు తక్షణ మేవ్రాయండి:

VULCAN
Mechanical Industries,
P. O. Box No. 4045
209 C, Tardeo Road,
BOMBAY-7.
Grams: VulcanFull.
Phone: 70295

గుడ్డలను నలగకుండా
ఉంచు బిన్నీవారి కొత్త పద్ధతిని
తయారవటంవల్ల

హనావా

రోజంతా తాజాగాను
అందంగాను కన్పిస్తుంది



ఇపుడు హెరింగ్‌బోన్ పేటర్న్ నందున్నఅనేకవిధమైనరంగులలోలభిస్తుం

అతనికోటు చెక్కు చెదరకుండా, మడతలు పడకుండా ఎంత అందంగా ఉంటో చూశారా! రోజంతా శ్రమించినా బిన్నీవారి హనావా అలాగే వుంటుంది. ఎందుకంటే అది అనవసరమైన మడతల్ని రానీయదు.

బిన్నీవారి హనావాను దానిని తయారుచేయుటలో ఉపయోగింపబడు మేలురకం వస్త్రంలోని సహజమైన మెరుగు ఉంటుంది.

అతను బిన్నీవారి గాబర్డీన్ క్యూ 551 లోనే ట్రౌజర్లు కుట్టించుకుంటాడు.

WE STOCK
QUALITY FABRICS
BINNY & CO. (MADRAS) LTD

మీకుకావలసిన బిన్నీవారి గుర్తు లను కంట్రోలు ధరలకే ఈ సైనుబోర్డుగల బిన్నీవ్యాపార్లను అవర్డనే కొనండి.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కొత్త

IWT 8C/H/1778

అయూబ్ పైఖరికి రాజ్యసభ హర్షం

నేపాల్ పాత్రపై శాస్త్రి వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 13: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారతప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో భారత్-చైనా సరిహద్దులో తీవ్ర సైనిక సంచలనం పాకిస్తాన్‌కు ముఖ్యమైన ప్రాంతపు శాంతి సుస్థిరతలకు ముప్పు తెచ్చిపెట్టుతున్నదని పేర్కొన్నట్లు దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో చైనా దురాక్రమణపైన నాలుగురోజులపాటు జరిగిన చర్చకు సమాధాన మిచ్చిన సందర్భంలో వెల్లడించారు.

పాకిస్తాన్ పరమ లక్ష్యం శాంతి స్నేహ సద్భావాలని, ముఖ్యంగా భారతతో మైత్రిని వాంఛిస్తున్నదని కూడా అయూబ్ లేఖలో పేర్కొన్నట్లు శ్రీ శాస్త్రి చెప్పగానే సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అయూబ్ లేఖ సంతాలను శ్రీ శాస్త్రి సభలో పఠించారు.

నేపాల్‌తో మైత్రి

నేపాల్‌తో మైత్రి సద్భావ సంబంధాలను భారత్ అభిలషిస్తున్నదని నేపాల్ నుండి బయటపడ్డ వేలాది కుటుంబాలు భారత్ వాంఛిస్తున్నదన్న అభిప్రాయం పూర్తిగా అవాస్తవమని శ్రీ శాస్త్రి కొట్టివేశారు.

పాకిస్తాన్‌తో భారతకు రాజకీయ మైన అభిప్రాయభేదాలు వున్నప్పటికీ మరొక దేశంతో అంతగా (చైనా అని అర్థం) అభిప్రాయ భేదం వున్నట్లేదని వ్యాఖ్యానించారు.

మతితిత్వం నెచ్చిపాయేపరిని తెచ్చిపెట్టగాదంటూ పాకిస్తాన్ పత్రికల ధోరణి బాధాకరమే అయినా అది సహజానికి పాకిస్తాన్ ప్రభుత్వం దృక్పథాన్ని వ్యక్తం చెయ్యడం లేదని గమనించదగు విషయాలు చెప్పారు.

"అయూబ్ గొప్ప సైనికుడు"

అయూబ్‌ఖాన్ మహా సైనికుడనీ, విపత్తులో పిరుడై నిలవగలవని శ్రీ శాస్త్రి కొనియాడినారు.

భారత్ మూతిమేకొక ఆసియా ఉపఖండానికి ఉపద్రవం వచ్చిపడినట్లు అయూబ్‌ఖాన్ గమనించినదని చెప్పగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నేపాల్ గురించి తిరిగి ప్రస్తావించి నేపాల్ రాజు విముక్త పూర్వకమైన గురుతర్యుక్తమైన ప్రకటనలు చేసి వున్నప్పటికీ భారత్‌కు అతి సౌకర్యంగా వున్న నేపాల్‌తో మైత్రి సౌహార్దాలు నిలవాలనేవన్నారు. ప్రాచీన కాలంనుంచి ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు కలవని, భారత్‌కు సంబంధించినంతవరకు ఇప్పుడు కూడా నేపాల్‌పట్ల మైత్రి కలదని ఉద్ఘాటించారు. నేపాల్ భారత్ మధ్య విభేదాలు సృష్టించదలచిన వారిని అరికట్టవలసిన విధిలేదని విమర్శించారు.

చైనా దండయాత్ర పల్ల నాగాజాతిలో మార్పు

ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18: చైనా దండయాత్రవల్ల నాగాజాతి ప్రజలలో పెద్దమార్పు వచ్చిందనీ, వారి ఈ మార్పు మనకు చాలా అనుకూలంగా వున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

నాగా ప్రాంతంలో ప్రభుత్వం అమలు జరుగుతున్న పథకాలకు సహకారం అవుతున్నాయనీ, అకారణంగా కేంద్ర విద్రోహుల ఆకతాయి చర్యలు గూడా తగ్గుముఖం పట్టాయనీ ఆయన చెప్పారు.

చైనా దండయాత్రవల్ల మామూలు వాళ్ళలోగాక, విద్రోహి వాళ్ళలో గూడా మార్పు వచ్చిందనీ, అయితే ఆ ఎంతి మార్పో ఇంకా చెప్పలేమనీ ఆయన అన్నారు.

వారులకు పాకిస్తాన్ సైనిక శిక్షణ ఇస్తున్నదటగదా అని ప్రశ్నించగా, "పాకిస్తాన్ శిక్షణ వారు గరిల్లా యుద్ధంలో శిక్షణ ఇవ్వగలరు" అని శ్రీ నెహ్రూ ఛలోక్తిగా అన్నారు.

లక్ష్మీబ్యాంకు ధనాపహరణం కేసులో 21 మంది అరెస్టు

దాదాపు 55 లక్షలు హజామత్ అయినట్లు పోలీసు అధికారి వెల్లడి

నాగపూర్, నవంబరు 13: అకోలా లక్ష్మీబ్యాంకులో ధనాపహరణం కేసు సందర్భంలో పోలీసులు నేడు పెద్ద పెద్ద హద్దులకు వేటతో సహా 21 మందిని అరెస్టుచేశారు.

ఈ అరెస్టులు దాదాపు ఆరు పట్టణాలలో జరిగాయి.

ఈ సందర్భంలో ఇంకో 36 మందిని పట్టుకోవలసి వున్నదనీ, వారిని అరెస్టు చేయడంకోసం పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారనీ తెలుస్తున్నది.

ఇప్పుడు జరిగిన 21 అరెస్టుల్లోను 8 నాగపూర్‌లో, 7 అకోలాలో, 2 బొంబాయిలో, 2 కలకత్తాలో, 1 పూనాలో, 1 గోండియాలో జరిగాయి.

అరెస్టు అయినవారిలో మహారాష్ట్ర శాసనసభ సభ్యుడు శ్రీ మహాదేవ్ బాయ్ బాబ్రీ భాయ్ పటేల్ గూడా వున్నారు. కాని ఆయన్ను 50 వేలు జామీనుమీద విడిచిపెట్టారు.

ఇంకా కొంతమందిని గూడా జామీనుమీద విడిచిపెట్టారు.

1960 లో లక్ష్మీ బ్యాంకును రిజర్వు బ్యాంకు ఉద్యోగులు తనిఖీ చేశారు. అప్పుడు ఈ డబ్బుపోయిన ఉదంతం బయటపడింది. ఆ సందర్భంలో 7 గురిని అరెస్టుగూడా చేశారు. బ్యాంకు అధ్యక్షుణ్ణి గూడా అప్పుడే అరెస్టుచేసి, జామీనుమీద విడిచిపెట్టారు. అతిక్రాంతి దాన్యాప్తు ప్రారంభమయింది. అది క్రిందటినెల పూర్తి అయింది. తిరిగి తిరిగా ఇప్పుడు ఈ అరెస్టులు జరిగాయి.

లక్ష్మీ బ్యాంకులో దాదాపు 5 లక్షల రూపాయిలదాకా అపహరించబడినట్లు పూనా డివ్యూటీ పోలీసు సూపరింటెండెంటు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈశాన్య రైల్వేకు ప్రమాదం

పార్లమెంటులో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 13: మున్న ఆదివారంనాడు ఈశాన్య రైల్వేలో జరిగిన ప్రమాదంలో 27 మంది చనిపోయినారనీ, ముప్ఫయి తీవ్రంగా గాయపడ్డారనీ రైల్వే మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో పార్లమెంటులో తెలిపారు.

రైలు టాపుమీద ప్రయాణం చేస్తున్నవారిని దింపకుండా, ఆ రైలును ఎటూ పోనిచ్చారని సభ్యులు నేడు లోక్‌సభలో మంత్రిని విమర్శించారు.

ప్రయాణీకులను టాపుమీద నుంచి దింపడానికి ప్రయత్నం జరిగిందనీ, కాని కొందరు దొంగచాటుగా మళ్ళీ ఆటాపుకు ఎక్కి కూర్చున్నారని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం ఈ ప్రమాదాన్ని గురించి విచారణ జరుగుతోంది. దీని ఫలితంగా ఇందుకు కారకులు ఎవరో తేలితే వారిని శిక్షించగలమని సర్దార్ స్వరణ్ సింగ్ హామీ ఇచ్చారు.

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ 3 వ వారం
రక్తసంబంధం

వెండితెర నవల: ప్రతులకు — మధు బుక్స్, మొగల్రాజపురం, విజయవాడ-2. వెల 1 రూపాయి



అధునాతనస్త్రీలు

...తమ జుత్తును నబ్బుతోగాని, ఇంట్లో చేసిన షాంపూతో గాని దుద్దుకోరు. మామూలు నబ్బు జుత్తును కాంతి విహీనంగా చేస్తుంది. ఇంట్లోచేసిన షాంపూలోవుండే నలుసులను కడిగి వేసుకొనడం కష్టం.

టాటావారి షాంపూను ఉపయోగించండి

...దీని మూలంగా జుత్తు పరిశుభ్రమయి చక్కని సువాసనతో మీకు హాయిని గొల్పుతుంది. పెచ్చునురగ ముడిసినపడిగి వేసి జుత్తును మెత్తగా నిగనిగలాడేటట్టు చేస్తుంది. మళ్ళీ తం అంటుకొనేవరకూ దీని సువాసన మిమ్ము వీడదు.

పరిశుభ్రమైన, మెత్తనైన, నిగనిగలాడే, సువాసన వెదజల్లే జుత్తుకోసం

టాటావారి షాంపూ

T3Y. 29. TEL

Printed and Published for Nageswara Rao Estates (Pr vate) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703